శ్రీ వాణీ సాహిత్యపజిల్ నెం.20కి సొల్యూషన్
అడ్డము – 1. శ్రీధరుడు 3. నిదేశము 6. ప్రాపు 7. విముక్త 8. క్రముకము 10. ఇర 11. భము 12. కర్త 13. వరిక్ష 14. దీము 15. ముష్టి 16. నిసి 17. గద్దె 18. పునాది 20. ఉవెన 21. గీర్పతి.
నిలువు – 1. శ్రీలుడు 2. రుధిరము 3. నిరూఢి 4. శలకము 5. జ్ఞానము 7. విరహము 9. కటాక్షము 11. భర్త 12. కదాని 13. వన్నగము 18. పుబ్బ 19. క్షాంతి.
గమనిక:– విజేతల లిస్టు వంటివారు 30 పై. పోస్టేజి పంపి తెప్పించుకొనవలెను.
మేనేజరు, శ్రీ వాణీ సాహిత్య పజిల్స్, వరంగల్–2.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

303230

Regd H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 327

విజయవాడ, సోమవారం 3-3-1969 THE ANDHRA PATRIKA ఉదయం ★★★ 6 పుటలు 12 పైసలు

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం–
సిరిటోన్
ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ అత్యుత్తమ ఆహార పానీయం పెంచేటి జీవకణాలతో కూడు సిరిటోన్ (రాగి) లభిస్తున్నది.
సిరిటోన్ పుష్కలమైన రోకతో కూడ లభిస్తున్నది.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సత్వర చర్యలు

కాంగ్రెస్ శాసనసభా పక్ష కార్యవర్గ నిర్ణయం

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు నాలుగు పక్షాల నోటీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : రాష్ట్రంలో ప్రాంతీయ అసమానత్వాలను తొలగించడంలోను, తెలంగాణా రక్షణలను అమలుజరపడంలోను తీవ్ర వైఫల్యం చెందినందుకు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం తీసుకునిరాదలచినట్టు రాష్ట్ర శాసనసభలోని నాలుగు ప్రతిపక్ష వర్గాలు నోటీసు ఇచ్చాయి.

శాసనసభా కార్యక్రమాల సలహా సంఘం సమావేశానంతరము సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అతివాద, మితవాద కమ్యూనిస్టు పక్షాలు, సంయుక్త సోషలిస్టు పార్టీ, రిపబ్లికన్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు నోటీసు ఇచ్చాయన్నారు.

ప్రతిపక్షంలో మళ్లీ పెద్ద వర్గమైన జెనతా కు గ్రూప్ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితి గురించి సత్వరమే చర్చించాలంటూ నోటీసు ఇచ్చినట్లున్నారు.

అనుసరించవలసిన కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు నేటి ఉదయం చర్చలు జరిగాయి. శాసనసభ్యుల పనితీరు గురించి శేవెంకటేశ్ గ్రూప్ కార్యాలయంలో జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌలు లచ్చన్న, శ్రీయుతులు కాజ రామనాథం పిహెచ్. రాజేశ్వరరావు, వై. వి. కృష్ణారావు, ఎన్. ప్రసాదరావు, వి. రామారావు, కె. రోశయ్య, బద్రివిశాల్‌పిట్టి, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎన్. శ్రీపతి ఈశ్వరీబాయ్ హాజరయ్యారు.

287 మంది ఎన్నికయిన శాసనసభ్యులుగల శాసనసభలో కాంగ్రెస్ సభ్యులు 206 మంది, ప్రతిపక్ష సభ్యులు 81 మంది వున్నారు. లుండులో మామూలుగా ప్రభుత్వానికి వోటు చేస్తున్న పి. డి. పి. వర్గం కూడా వున్నది. విశ్వాసరాహిత్య తీర్మానికి సభ అనుమతి లభించడానికి 58 మంది సభ్యుల (మొత్తం సభ్యులలో 5 వ వంతు) మద్దతు అవసరమని సభా నిబంధనలు తెలియజేస్తున్నాయి.

అవిశ్వాస తీర్మానాన్ని గనుక చర్చకు ఆమోదించినట్లయితే మార్చి 8 నగాని 9 నగాని దా. వి చర్చకు తీసుకొంటారు ప్రభుత్వం రేపు తాత్కాలిక బడ్జెట్ భాగాన్ని (వోట్ ఆన్ అకౌంట్) సమర్పించిన అనంతరం శాసనసభ సమావేశం 7 వ తేదీ వరకు వాయిదా పడుతుంది

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర వాదన ఖండన

జనవరి 19 అఖిలపక్ష ఒప్పందం గురించి ముఖ్యమంత్రి విశదీకరణ

హైదరాబాద్, మార్చి 2 : రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం రేపు ప్రారంభమవుతున్న సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ్య కార్యవర్గం నేడిక్కడ సమావేశమై తెలంగాణా ఆందోళన ఏతీరుగా ఉత్పన్నమైన సమస్యల గురించి చర్చించింది

కార్యవర్గం సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులకు సమావేశం విశేషాలను తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో కుదుర్చుకొన్న పెద్దమనుషుల ఒప్పందం గురించి; గత జనవరి 19 వ తేదీన తాను ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కుదిరిన ఒప్పందాన్ని గురించి ఈ సమావేశంలో సమీక్షించనని ఆయన అన్నారు.

తెలంగాణా రక్షణలను సక్రమంగా అమలు జరపడానికి ఆంధ్ర ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడడానికి సంబంధించిన సమస్యల గురించి సభ్యులు చర్చించారన్నారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వాదాన్ని కార్యవర్గం విశేషంగా ఖండించింది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తగిన సత్వరమైన త్వరితగతిని తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి కార్యవర్గం ఒక మెమొరాండం శ్రీ బ్రహ్మానన్ద రూపొందించింది. ఈ మెమొరాండం సమావేశంలో సమర్పించబడింది.

బీహార్ మంత్రివర్గం

పాట్నా, మార్చి 2 : తన మంత్రివర్గం హెచ్చింపుడుగోజనగాని, అంతకుముందుగాని అధికార ప్రమాణ స్వీకారం చేయగలదని బీహార్ ముఖ్యమంత్రి సర్దార్ హరిహరసింగ్ నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

మిశ్రమ ప్రభుత్వంలోని భాగస్వామి పక్షాలకు మంత్రివర్గంలో ఎన్ని స్థానాలను కేటాయించాలో తెలపడానికి ఆయన నిరాకరించారు. అంతకుముందు ఆయన భాగస్వామి పక్షాల నాయకులతో సమావేశం జరిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మార్గ దర్శకత్వం వహించేందుకు ప్రతి పార్టీనుంచి ఇద్దరు ప్రతినిధులతో ఒక సమన్వయ సంఘాన్ని నెలకొల్పాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

డిగోల్ అమెరికా యాత్ర

పారిస్, మార్చి 2 : ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ 1970 జనవరిలోగాని ఫిబ్రవరిలోగాని అమెరికాను సందర్శిస్తారని అధికారి అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ నేడు పారిస్ విమానాశ్రయంలో తెలిపారు.

పశ్చిమ బెర్లిన్ నగర రహదారుల మూసివేత

రెండవ జూగా తూర్పుజర్మనీ సైనికులచర్య

బెర్లిన్, మార్చి 2 : తూర్పుజర్మనీ సైనికులు నేటి ఉదయం పశ్చిమబెర్లిన్ ప్రధాన రహదారికి చెందిన పశ్చిమ ముఖద్వారాన్ని మూసివేశారు. నిన్నటివిధంగానే నేడు కూడా ఈ మార్గాన్ని మూసివేసినట్టు ఒక ప్రతినిధి చెప్పారు.

ఉదయం 8 గంటలకు తూర్పు జర్మనీ సైనికులు రోడ్డుపై ఇనుపకడ్డీలు, తీగలు అడ్డంగా పూచి, నాటివెనుక తుపాకులతో నిలచివున్నారు. నిన్నరాత్రి అంతా ఇదేవిధంగా మామూలుగా సాగాయి.

బెర్లిన్‌కు, పశ్చిమజర్మనీ సరిహద్దుకు మధ్య సరిహద్దు మార్గం 110 నైట్ల తోడ్పడినైన సైన్యం సంచలనం దృష్ట్యా ఈ ప్రదేశం సూచించబడుతుంది

బొంబాయి కార్మికునికి లక్ష రూపాయల లాటరీ

చండీగఢ్, మార్చి 2 : పంజాబు ప్రభుత్వ లాటరీ మూడవ డ్రాలో బొంబాయిలోని ఒక కాంట్రాక్టర్‌వద్ద కార్పెంటర్‌గా పని చేస్తున్న శ్రీ అమృతలాల్ ముల్జిభాయ్‌కు లక్షరూపాయల మొదటి బహుమతి లభించింది.

నిన్న జరిగిన ఒక ఉత్సవంలో పంజాబు ఆర్థికమంత్రి శ్రీ కృష్ణలాల్ లాటరీ బహుమతులను పంచిపెట్టారు.

తనకు వచ్చిన లక్షరూపాయలలో 20 వేల రూపాయలను ఒక గోశాలకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు శ్రీ పథియార్ చెప్పారు.

సోవియెట్ రక్షణ మంత్రి ఢిల్లీ రాక

స్వరణ్ సింగ్ ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 2 : భారత్‌లో వారం రోజుల పర్యటన నిమిత్తం సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ ఎ. ఎ. గ్రెచ్‌కో నేడిక్కడకు వచ్చారు.

పాలం విమానాశ్రయంవద్ద ఆయనకు భారత రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, సోవియట్ రాయబారి శ్రీ ఎస్. ఎం. పెగోవ్, రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, ఉపరక్షణమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. సి. సారిన్, త్రివిధబలాధిపతులు, పెక్కుమంది భారత్, సోవియట్ అధికారులు స్వాగతం చెప్పారు.

రక్షణమంత్రి స్వరణ్‌సింగ్ అప్పాయింట్‌పై ఇక్కడకు వచ్చిన మార్షల్ గ్రెచ్‌కో ఉభయ దేశాల రక్షణ విధానాలు, సోవియట్ ఆయుధాలు, పరికరాల నమూనాలు ప్రగతిని గురించి భారతప్రభుత్వం ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

ఆయన నేడు, రేపు శ్రీ స్వరణ్‌సింగ్‌తో చర్చలు జరుపుతారు. రేపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుంటారు.

మార్షల్ గ్రెచ్‌కో మార్చి 9 వ తేదీన స్వదేశానికి అయలుదేరి వెడతారు. ఈలోగా చండీఘర్, పంజాబ్‌లోని విమాన స్థావరాలు, ఆగ్రా, జాతీయ రక్షణ అకాడమీ, ఖడక్వాస్లా, బొంబాయి, నాసికులోని మిగ్ ఫ్యాక్టరీ, జాన్సీ సమీపంలోని బబినా, జైపూర్ సందర్శిస్తారు. మార్చి 8 న రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను కలుసుకుంటారు.

మార్షల్ గ్రెచ్‌కో నలుగురు సీనియర్ సోవియట్ అధికారులతో తాష్కెంట్‌నుంచి ఇల్యూషిన్ 18 విమానంలో ఇక్కడకు వచ్చారు. ఆయనకు గౌరవ సైనిక వందనం సమర్పించబడింది. సోవియట్ బాలలు ఆయనకు పుష్పగుచ్చాలు సమర్పించారు. భారత్‌లో వుండడం పట్ల సంతోషం కలిగిస్తున్నట్లు శ్రీ గ్రెచ్‌కో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆయన నేటి మధ్యాహ్నం రాజ్‌ఘాట్ సందర్శించి గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛం పుంచారు.

—:o:—

జతేదార్ నాగోక్ కాలధర్మం

అమృతసర్, మార్చి 2: శిరోమణిదళ్ ద్వారా ప్రదంధకు కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ జతేదార్ మోహన్‌సింగ్‌నాగోక్ ఇవేళ ఉదయం ఇక్కడ మృతి చెందారు. శ్రీ జతేదార్‌నాగోక్ వయస్సు 70 సంవత్సరాలు. [illegible] ఆయన ఆత్మ ప్రధాన అధ్యక్షులుగా [illegible] పదేళ్లు. 9 నెలల క్రితం [illegible] మెడదలో రక్తనాళాలకు సంబంధించిన వ్యాధివచ్చి ఆ తర్వాత [illegible] ఎవ్వరితో కలుకోలేదు.

మనసుల కలయిక !

రాజకీయ రంగంలో మనిషిని మధ్యవుంచి మానవ ప్రగతిని, సౌఖ్యాన్ని సాధించడానికి తన కృషినంతా కేంద్రీకరించిన వ్యక్తి మహాత్మా గాంధీ.

పారిశ్రామిక రంగంలో, యాంత్రికమైన పారిశ్రామిక సమాజానికి మానవుణ్ణి ముఖ్య కేంద్రంగా పరిగణించిన వ్యక్తి జమ్షెడ్‌జీ టాటా. ఆయన జీవిత వృక్షపథం జమ్షెడ్‌పూర్ ఉక్కు నగరంలో మూర్తీభవించింది.

మహాత్మాగాంధీ శతవార్షిక జయంతి జరుపుకునే ఈ సందర్భంలో 1926, 1934 సం.లలో ఆయన జమ్షెడ్‌పూర్ సందర్శించిన పుట్టం జ్ఞాపకానికి రావడం మనకు గర్వకారణం, ఆప్యాయమైన అక్కడి వారి అన్యోన్యతను చూచి ఆనందించారు గాంధీజీ, దీనిని మరింత విస్తరించడం "సూక్ష్మ స్వరాజ్య" సాధనకు సహాయకారిగా వుంటుందని ఆశించారు ఆయన.

టాటా స్టీల్

EDUCATIONAL

Account Test-Andhra Pradesh for: Executive Officers; Subordinate Officers, Parts I II; P.W.D., Head-Masters, Deputy Inspectors Test & Zilla Parishad Tests: Postal Tuition Offered Previous years Questions/Answers & Summaries also Available for above Tests. Prospectus Free. Apply to: Account Test Institute, 12/1-B Police Commissioner's Office Road, Egmore, Madras-8.

చీరాల మునిసిపాలిటీ

నోటీసు

1969—70 సంవత్సరమునకు అనగా ది. 1—4—1969 నుండి 31—3—70 వరకు మునిసిపల్ మార్కెట్టు, స్లాటరుహౌసును వగైరాలపై ఫీజు వసూలు చేసుకొనే హక్కు ది. 14—3—1969 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలనుండి మునిసిపల్ ఆఫీసులో సెక్రటరి గారిచే గాని, వారి అధికారము పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు తదితర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

(సం) డబ్ల్యు పి. దేశపాండి
సెక్రటరీ.
చీరాల ది. 28—2—69

మచిలీపట్నం మునిసిపాలిటీ

1969-70 సంవత్సరానికి నోటీసు

1969—70 సంవత్సరానికి అచ్చుపన్ను, స్టేషనరీ, బైండింగు కన్సర్వెన్సీ సామానులు నీరాలు, పల్లికు వర్కు, వాటరు వర్కులకు కావలసిన సామానులు వగైరా సరఫరా చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు ది 20—3—69 వ తేదీ సాయంకాలము 3—00 గంటలకు మునిసిపల్ శిక్షకులు గారిచేగాని వారిచే అధికారము పొందబడిన వారిచేగాని అందుకొని ఆ దినమునే సాయంకాలము 3—30 గంటల సమయమున హాజరులో వున్న టెండరుదారుల ఎదుట తెరువబడును. టెండరు షరతులు తగు తపాలు బిళ్లలు అంటించిన కవరు పంపి మునిసిపల్ ఖజానాలో రూ. 0—25 చెల్లించి వ్రాత పూర్వకముగా అడిగి పొందవచ్చును.

సంజూరు మంగాచార్యులు.
మునిసిపల్ సెక్రటరీ
మచిలీపట్నం, తేది 26—2—69

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాత ఆయుర్వేద మందుతో తెల్లమచ్చల వ్యాధి గలవారు మరియు యితర విధములైన చర్మ వ్యాధులు గలవారు పూర్తిగా బాగుపడిరి. నెలరోజు దినములో మచ్చలరంగు మారడం ప్రారంభిస్తే, ఆటుపైన వత్తరలోపే పూర్తిగా బాగు అయిపోవును. ఒక సీసా మందు ఉచితం. నకిలీలను జాగ్రత్త గుర్తించి, జాగ్రత్త పడండి. ఒక దఫా ప్రయత్నించి చూడండి.

Elegent Treatment Centre No. 5
P. O. Katri Sarai (Gaya)

జమ్మలమడుగు పంచాయితీ

ప్రకటన

ROC. No. 70/69 తే 20-2-69

ఇందువలన యావన్మందికి తెలియచేయడమేమనగా 1969—70 సంవత్సరానికు (1) దిన మార్కెట్టు (2) బండ్లమెట్టు (3) బస్సు స్టాండులలో సుంకములు వసూలుచేసుకొనుటకుగాను 15—3—69 వ తేది శనివారము సాయంత్రము 3 గంటల నుండి జమ్మలమడుగు పంచాయితి ఆఫీసువద్ద బహిరంగ వేలములు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే గాని లేక వారి అనుమతిపొందిన వారిచే గాని వేయబడును. ఆ దినము బహిరంగ వేలములు వేయగా మిగిలిన వేలములు మరునటి దినము సాయంత్రము 3 గంటలనుండి వేయబడును, వేలములో పాల్గొనువారు నిర్ణీత డిపాజిట్టు మేరకు చెల్లించి, ఆస్తి రిపోర్టు దాఖలుచేసి పాల్గొనవలయును. వేలముల షరతులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వేలము వేయబడు విషయము	కట్టవలసిన డిపాజిట్టు మొత్తము
1. దిన మార్కెట్టు	200/—
2. బండ్లమెట్ట	100/—
3. కమీలా	100/—
4. బస్సు స్టాండు	500/—

మరియు

II. జమ్మలమడుగు పంచాయితి వారి మొదటి రెండవ కనుపు బండ్లకు నాలుగు చక్రాలు, రెండు బండ్లు ఇద్దరు మనుష్యులు కనుపు తోలుటకు వైల కి ఏ రేటు ప్రకారము సవ్వయి చేయుటకున్ను మరియు పై బండికి ఒక ఎద్దును ఒక మనిషిని పెంటతోలుకొని వెళ్ళుటకు టెండర్లు 15-3-69 తేది శనివారము ఉదయము 10 గంటలనుండి సాయంత్రము 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అదే దినము సాయంత్రము 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో టెండర్లు తెరువబడును. క్రింది తెలిసిన డిపాజిట్లు మేరకు చెల్లించి టెండర్ వెంబడి రశీదు జతపరచి సమర్పించవలయును.

1. మొదటి కనుపు బండికి రు. 100
2. రెండవ కనుపు బండికి రు. 100
3. స్టుల బండికి రు. 100

టెండరు కండిషనులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

జమ్మలమడుగు, తే 20 2-69 } (సం) పి. వెంకటరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెక్నికల్ ట్రయినింగ్

బిసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, టెలిగ్రాఫ్ ఆపరేటర్లుగను, టెలి గ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, పైలట్ లైసెన్సులు పొందుటకు ఇంటర్ పాసైన విద్యార్థులు తెలుగులో ఉచిత ట్రాన్స్లేషన్ తప్పకుండా చేయుము. రు 60/- సంవత్సరానికి. Principal, B.T.&R.T. College, Arundelpet, Guntur-2 (Govt. Regd.)

కావలెను

S. P. G. High School, Nandyal నందు పని చేయుటకు అన్ని అర్హతలు గల గ్రేడు I తెలుగు పండితులు కావలయును. దరఖాస్తులు Correspondent, S.P.G. High School, Nandyal Kurnool Dist. మార్చి నెల 10వ తారీఖులోగా పంపుకొనవలయును. మేనేజర్ & కరస్పాండెంటు, యస్. పి. జి. హైస్కూలు. నంద్యాల.

ఏజెంట్లు కావలెను

నెలకు రు. 500 మీదగాని లేక ఆకర్షణీయమైన కమీషన్ పైన గాని అర్టుపీల్కు రీలు, ఇంటర్ షర్టులు, సాంట్ గుడ్డలు, స్టైయిన్ బస్ స్టీలుపాత్రలు వగైరాలు ఆర్డర్లు సేకరించుటకు ఇండియా అంతటా విజయవాడ. మా ఉచిత షరతులు కాపీలకు, పూర్తి వివరాలకు శాంపిల్సుకు వ్రాయండి. Arvind Agencies (A. P. M. 44) P. O. Box 1408 Delhi—6.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టరు



ప్రపంచ ప్రఖ్యాత సోనల్ లీతక్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 వంతున చెల్లించు పద్ధతిపై పొందండి.
TELE-CENTRE (AP 10)
P.B. 1484, Delhi-6.

ఆగ్నేయ రైల్వే

టెండరు నెం SER/MYD/50/69

వాల్తేరు వద్ద కొత్తగా కట్టబడిన మార్షలింగ్ యార్డు కొరకై మర్రిపాలెంనందు స్కూలు భవనము, మార్కెటు స్థలము, ఇన్స్టిట్యూట్ భవనము కట్టుటకై ఈ క్రింది సంతకము దారునిచే 18—3—1969 తేదీ సా. 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ధరావత్తు రు. 1920/— టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింది సంతకందారు ఆఫీసునుండి 17—3—1969 తేదీవరకు పెట్టి ఒకటికి రు. 5—ల (తిరుగు జమదారు) రైల్వే రసీదు దాఖలుచేసి పొందవచ్చును.

ఇంజినీర్-ఇన్-చీఫ్ వాల్తేరు

ఏలూరు మునిసిపాలిటి

టెండరు నోటీసు

మునిసిపల్ హెల్త్ ఆఫీసు

Roc No. F1. No. 2213/69 D. 20-2-69

1969-70 సంవత్సరమునకు ఏలూరు మునిసిపాలిటి పబ్లికు హెల్త్ పెస్టనుకు ఈ క్రింది సామగ్రి సరఫరా చేయుటకు వేర్వేరుగా సీలువేసిన టెండరు 20-3-69 తేది సా. 4 గంటలవరకు స్వీకరించు వారిచేత గాని లేదా వారి ప్రతినిధిచేగాని స్వీకరించబడును.

టెండర్లను అదేరోజు తెరవబడును. టెండరు ఫారము, పెయ్యాళ్లు కాపీ ఒకటికి - రు. 5.00 లను 18—3—1969 లోగా చెల్లించి సదరు మునిసిపల్ హెల్త్ ఆఫీసరు వారి కార్యాలయము నుంచి పొందవచ్చును. ఇతర వివరములు కావలసిన ఇతర సమాచారము మునిసిపల్ హెల్త్ ఆఫీసరు వారి కార్యాలయములో అన్ని పనిరోజులలోను, ఆఫీసు వేళలలో లభించును.

స. నెం.	పని పేరు	టెండరు డిపాజిటు	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.
(1)	పంటతెరకు.	[illegible]	5
(2)	కొబ్బరినూనెసీసాలు	7[illegible]	5
(3)	కన్సర్వెన్సీ సామగ్రి.	550	5
(4)	వైట్ సాయిల్ బిన్స్	430	5
(5)	ఇనుప నాడములు.	65	5
(6)	పశుగ్రాసము	2100	5
(7)	ఆంటీ పైలేరియా, బర్మిషైడ్స్ అండ్ లార్వాసిడల్ ఆయిల్.	670	5
(8)	పుడ్ అడల్టరేషన్ ఆర్టికల్స్	50	5
(9)	ఆర్. సి. సి. డస్ట్ బిన్స్	300	5
10)	వాక్సినేషన్ సామగ్రి, ఎక్విప్‌మెంట్	65	5
(11)	మందులు.	400	5
(12)	బ్రూక్టరు, బ్రైటర్లకు పెట్రల్, టూలులు.	450	5
(13)	కన్సర్వెన్సీ బండ్లకు ఎ. డి. వి. ఎక్విప్‌మెంట్.	500	5
(14)	పెంపో మరమతులు	100	5
(15)	చిత్రబండ్లు—వుడన్ వీలు. ఎ. డి. వి. టైప్.	150	5

ఎస్. నాగేశ్వరరావు,
మునిసిపల్ హెల్త్ ఆఫీసరు,
సెక్రటరి ఇన్—చార్జి.

మంత్రివర్గానికి గట్టి మద్దతు

అన్నివసతులూ ఏర్పాటు చేయండి: విశాఖ శాసన సభ్యుల విజ్ఞప్తి

(ప్రత్యేక విలేకరి)

విశాఖపట్నం, మార్చి 2: ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను స్వప్రయోజనాలు పక్కనపెట్టి ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి గట్టి మద్దతు యివ్వడంతోబాటు ఏవైనా కొత్త తక్షణ చర్యలు చేపట్టాలని విశాఖపట్నం జిల్లాకు చెందిన పలువురు శాసన సభ్యులు సోమవారం ప్రకటనలో అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని వారు పూర్తిగా బలపరిచారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా శాసన సభ బడ్జెట్ సమావేశం జరుగుతున్న సందర్భంగా వారు ఈ ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన గల ప్రభుత్వం ప్రస్తుత క్లిష్ట కాలంలో అదనపు ఆదుకొని వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అవసరాలను నెరవేర్చుతోందని విశ్వాసంతో వ్యవహరిస్తోందని, విద్యార్థి ఉద్యమం విషయంలో రుజువైనట్లే సుస్థిరత్వానికి ప్రముఖమైన పురోగతికి అనువైన పరిస్థితులను కల్పించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వానికి ఈ సమయంలో అందరూ పూర్తిగా సహకరించాలని, మద్దతు యివ్వాలని వారు కోరారు.

ప్రకటనపై శాసనసభ్యులు శ్రీ కొమ్మూరి అప్పుదొర, శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు, శ్రీమతి రాదుకుమారిదేవి (జడుపూరు రాణి) శ్రీ కొల్లా అప్పలనాయుడు, శ్రీ నాగిరెడ్డి సత్యనారాయణ, శ్రీ టి. చిట్టినాయుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. వి. గంగరాజు సంతకాలు చేశారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితిపై చర్చ

హైదరాబాదులో సదస్సు

భాషాపోరంచే ఏర్పాటు

మద్రాసు, మార్చి 2 : రాష్ట్రంలోని పరిస్థితిని చర్చించి, సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలు చేయడానికిగాను మార్చి నెల మధ్యలో భాషాపోరం ఒక సదస్సును హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తోంది. ఇది పార్టీలతో సంబంధం లేని సంస్థ. ప్రజాసమస్యలను గురించి చర్చించేందుకు యీ పోరును ఏర్పాటు చేశారు.

మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు యీ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తోంది.

—:o:—

రాజమండ్రి, మార్చి 2 : విద్యార్థులు 33 రోజులుగా జరుపుతున్న సమ్మెను నిన్న విరమించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు నిన్న మామూలుగా పనిచేశాయి.

జామా రబ్

శక్తివంతమైనది & దర తక్కువైనది

జామా ఆయింట్‌మెంట్ & టాబ్లెట్ ఇనిహేలర్ తయారిస్తున్న అలుము వారి వస్తువులకు

ఆమ్సా లిమిటెడ్, బాక్స్ 518 మద్రాసు-3
బ్రాంచ్ బాక్స్ 16460 బొంబాయి-16

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. వైద్యం చేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌ను సంపాదించు సందేహాలకును యిది మిక్కిలి ఉపయోగపడును. విద్యుయుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొఱకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, 6, స్ట్రింగర్స్ వీధి, మద్రాసు-1.

ఉద్యోగావకాశములు



మా ప్రపంచప్రఖ్యాత జపాన్ మాడల్ పాకెట్ ట్రాన్సిస్టర్ నకు ఆర్డర్లు పొందుటకు నెలకు రు.450 జీతంమీద లేక 35% కమిషన్ మీద పూర్తి టైమ్/పార్టు టైమ్‌నందు పనిచేయుగల స్త్రీ/పురుష అభ్యర్థులు ఇండియా అంతటా కావలెను. శాంపిల్ సెట్‌కు వ్రాయండి.
EMPLOYMENT OFFICER,
(APM-88) Box 1564, Delhi-6.

పాదాలలో ఆనెలా?

చింతపడవద్దు
పాదాలలోని ఆనెలను గోళ్లతో పోగొట్టి స్వస్థపరచు బహిర్గత వనమందు. వెల రు. 3/-
స్వయంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం. 300, 19, బుచయ్యముదలి వీధి, (మరుగన్ టాకీస్ సమీపం) మద్రాసు 1. ఫోన్: 87533.

చెకోస్లావాకియా పార్లమెంటు ఉపాధ్యక్షుడు డాక్టర్ ఓల్డ్రిచ్ హోనెస్ నాయకత్వాన 14మందితో కూడిన చెకోస్లావాకియా పార్లమెంటరీ బృందం భారతలో 11 రోజుల పర్యటనకు వచ్చి, ఢిల్లీలో సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

పాకిస్తాన్‌లో అవినీతి అక్రమ పాలన

ఏడుగురు ముస్లింలీగ్ శాసనసభ్యుల వెల్లడి: కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకరణ

న్యూఢిల్లీ, మార్చి 2:

ఎంతో కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతం కావడం, తివ్ర పరిపాలన, అవినీతి అనే మూడు సమస్యలను ఈనాడు పాకిస్తాన్ ప్రజలు ముఖ్యంగా ఎదుర్కొంటున్నారు.

ఈ ఎనియాన్ని వెల్లడించింది పురెవలో కాదు. పాకిస్తాన్ పాలకవర్గమైన ముస్లింలీగ్‌కు చెందిన ఏడుగురు శాసనసభ్యులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, రాజ్యాంగ సంబంధమైన సంస్కరణలద్వారా ఈ సమస్యలను పరిష్కరించాలని గట్టిగా కోరారు.

సయ్యిం అమీద్ జిలానీతో సహా ఈ ఏడుగురు నాయకులు ముల్తాన్, ముజఫర్‌ఘర్ జిల్లాలకు చెందిన వారని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

జాతీయ శాసనసభకు, పశ్చిమ పాకిస్తాన్ సభకు చెందిన ఈ ఏడుగురు ఇస్లాం మత సూత్రాలకు అనుగుణంగా అర్థిక సమానత్వాన్ని సాధించాలని కోరారు. ఇదిలా వుండగా పశ్చిమ పాకిస్తాన్‌ను, ఒకే విభాగంగా కొనసాగించడం పట్ల నిరసన వానాటికి అధికమవుతోంది. సింధు, హైదరాబాద్‌కు చెందిన ఆరుగురు శాసన సభ్యులు ఒక ప్రకటన చేస్తూ, త్వరలో తీసుకొని రాదలచిన రాజ్యాంగ సవరణ 1965 లక్ష్యాలకు నాటికి ఉనికిలోవున్న చిన్నరాష్ట్రాల పునరుద్ధరణకు, వీలు కల్పించకపోయినట్లయితే రాజ్యాంగ సవరణకు ఏర్పాటు చేయాలని జాతీయ శాసనసభ సమావేశాన్ని తాము బహిష్కరించగలమని హెచ్చరించారు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని పాత రాష్ట్రాలకు ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం పూర్తిగా యివ్వాలని కోరేందుకు మార్చి 22వ తారీఖున, మార్చి 16వ క్వెట్టాలోను తొలి సదస్సులు జరపాలని అనుకొంటున్నారు.

పశ్చిమపాకిస్తాన్ ముస్లింలీగ్ మండలి అధ్యక్షుడు ఖుర్షోభక్తియార్ ఒక ప్రకటన చేస్తూ దేశంలో పార్లమెంటరీ పద్ధతిని ప్రవేశపెట్టాలని వయోజన వోటింగ్ హక్కు ప్రతిపాదికపై ప్రత్యక్ష ఎన్నికలు జరిపే విధానాన్ని అమలు చేయాలని కోరారు.

జనాభా ప్రాతిపదికగా జాతీయ శాసనసభలో రెండు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం యివ్వాలన్న అవామీలీగ్ అధినేత షేఖ్ ముజిబుర్‌రహ్మాన్ చేసిన విజ్ఞప్తిని శ్రీ భక్తియార్ సమర్థించారు.

దేశరాజకీయ పరిస్థితిని గురించి చర్చించడానికి త్వరలో పాకిస్తాన్ అవామీలీగ్ కార్యవర్గం అత్యవసర సమావేశం బుధవారంనాడు ఢాకాలో జరుగుతుంది. (యు. ఎస్. ఐ.)

—:o:—

రంగులు చల్లటంపై రాజధానిలో నిషేధం

నగర పోలీసు కమీషనర్ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : బంటనగరాలలో రోడ్లపైన, తదితర బహిరంగ స్థలాలలోను మార్చి 4, 5, 6 తేదీలలో వ్యక్తులపైన రంగు నీళ్లగాని, రంగులను గాని చల్లటం నిషేధిస్తూ హైదరాబాదు పోలీసు కమీషనరు ఒక ఉత్తర్వు జారీచేశారు.

ఈ ఉత్తర్వును ఉల్లంఘించే వ్యక్తులు హైదరాబాద్‌నగర పోలీసు చట్టం 76వ సెక్షన్ క్రింద శిక్షార్హులు కాగలరనికూడా అదనపు ఆ ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

అగ్ని బాధితులకు సహాయం

బందరు, మార్చి 2 — విజయవాడ భాస్కరరావుపేట అగ్నిబాధితుల సహాయార్థం కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి 4600 రూపాయల చెక్కును మంజూరు చేశారు.

సాధారణ భీమాపై సమాజం అదుపు

శ్రీ ఎస్. రామాచార్ విమర్శ

విజయవాడ, మార్చి 2 : సాధారణ భీమాపై సమాజం అదుపుకు సంబంధించిన చట్టాలవంటివి అవసరమని, ప్రభుత్వం వాటిని ఎందుకు తీసుకుని వస్తున్నదో అర్థం కావడంలేదని హిందూస్థాన్ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. రామాచార్ నిన్న సాయంకాలం ఇక్కడ పేర్కొన్నారు.

హిందూస్థాన్ ఇండియన్ ఇన్సూరెన్సు కంపెనీ 1968 డిసెంబరు నెలాఖరుకు కోటి రూపాయల వ్యాపారం పూర్తి చేసిన సందర్భంగా విజయవాడ డివిజన్ సిబ్బంది శ్రీ రామాచార్ గౌరవార్థం దుర్గాభవన్‌లో అల్పాహార విందు ఏర్పాటుచేశారు.

సభకు సబ్‌కలెక్టర్ శ్రీ టి. నాగరత్నం అధ్యక్షత వహించారు. విజయవాడ డివిజన్ మేనేజర్ శ్రీ డి. పార్థసారథి స్వాగతం పలికారు.

శ్రీ రామాచార్ ప్రసంగిస్తూ, సాధారణ భీమా సంస్థల మూలంగా విదేశీమారకద్రవ్యం బయటకు పోతున్నట్లు ప్రభుత్వం ఉద్దేశమని నిజానికి విదేశీమారక ద్రవ్యాన్ని సంస్థలు సంపాదిస్తున్నాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సాధారణ భీమా ఎంతో అవసరమని ఈనాడు సంస్థల పెట్టుబడి సొమ్ముకుకాక, అవి చేసే సేవలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నదని ఈ విషయంలో తమ సంస్థ అగ్రస్థానంలో ఉన్నదని ఆయన చెప్పారు.

సభకు వచ్చిన అతిథులకు శ్రీ కె. నాగేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ కె. చంద్రమౌళి (సహాయ డివిజనల్ మేనేజర్) వందన సమర్పణ చేశారు.

—:o:—

రోమ్‌లో నిక్సన్ వ్యతిరేక ప్రదర్శకుల చర్య

రోమ్, మార్చి 2 : వందలాదిమంది ప్రదర్శకులు నిన్న రోమ్‌లోని అమెరికన్ వార్తా పత్రిక "ది రోమ్ డైలీ అమెరికన్" కార్యాలయంపై దాడిచేసి బల్లలు, న్యూస్‌ప్రింట్, ప్రింటింగ్ యంత్రాలకు నిప్పు అంటించారు. కిటికీలను ధ్వంసం చేశారు.

గోదావరి బరాజ్ నిర్మాణం విరాళాలు

రైతులకు మంత్రి రామలింగరాజు విజ్ఞప్తి

కాకినాడ, మార్చి 2 : గోదావరి బరాజు ద్వారా లాభం పొందగల రైతులందరూ బరాజు నిర్మాణానికి తమ విరాళాన్ని వెంటనే చెల్లించాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు విజ్ఞప్తిచేశారు. రాజులు, కొత్తపేటతాలూకా ఆయకట్టుదారులు తమ విరాళాన్ని ఎక్కువ భాగం చెల్లించినందుకు అయిన వారిని అభినందించారు. అమలాపురం, రాజమండ్రి, రాజమండ్రి, కాకినాడతాలూకాల రైతులుకూడా వెంటనే చెల్లించాలని కోరారు. అలా జరుగకపోతే బరాజు నిర్మాణం ఆగిపోవచ్చునని ఆయన హెచ్చరించారు. (స్వ.వి.)

—:o:—

హోంగారు నిజాయితీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : పోరాటమైన తనకు హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో అధికంగా చెల్లించబడిన రు. 30 లను తిరిగి చీఫ్ క్యాషియర్‌కు ఇచ్చివేయటం ద్వారా నిన్న శ్రీ దశరథ్ అనే హోంగార్డు సభ్యుడు మంచి ఆదర్శాన్ని నెలకొల్పారు.

ఈ హోంగార్డు బ్యాంకుకు వెళ్లి రు. 554 లకు టోకెన్ తీసుకుని డబ్బు తీసుకొంటూ ఉండగా ఆతనికి రు. 584 చెల్లించటం జరిగింది. ఎక్కువ డబ్బు వచ్చినట్లు తెలియగానే శ్రీ దశరథ్ అదనపు సొమ్మును వెంటనే బ్యాంకుకు తిరిగి ఇచ్చివేశారు.

వియత్నాం, పశ్చిమాసియాపై డిగాల్‌తో నిక్సన్ చర్చలు

బెర్లిన్ సమస్య, నాటో విధానాల పరిశీలన

వెర్సల్లీస్, మార్చి 2 : ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్, అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న ఇక్కడ ఆరున్నర గంటలసేపు చర్చలు జరిపారు. మధ్యప్రాచ్య సంక్షోభం, ప్రాక్పశ్చిమ సంబంధాలు, బెర్లిన్ సమస్య, వియత్నాం సమస్య ముఖ్యమైన విషయాలపై వీరు చర్చించారు.

అంతర్జాతీయ ద్రవ్యసంస్కరణలు, ఉత్తర అట్లాంటికు కూటమికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక, సైనిక విధానాలు మున్నగు విషయాలపై కూడా చర్చలుజరిగాయి.

ఈ చర్చల అనంతరం గ్రాండ్ ట్రియనాన్ భవనంవద్ద అమెరికా అధ్యక్షునికి డిగాల్ సౌహార్దపూర్వకంగా విడ్కోలు చెప్పారు.

ఉభయులదేశాల అధినేతలు నిన్న ఉదయం 2 గంటలసేపు చర్చలు జరిపారు. చివరి 25 నిమిషాల చర్చల్లో ఫ్రెంచి ప్రధానమంత్రి మిర్షెల్ పాల్గొన్నారు. తర్వాత ఆయా అధికారులు, మంత్రులతో చర్చలు కొనసాగించి, మధ్యాహ్నం 3 గంటలనుండి 4—30 వరకు ఈ ముగ్గురు నాయకులు త్రయితేటలుగా సంప్రతింపులు జరిపారు.

ఉదయం సమావేశానంతరం వైట్‌హౌస్ ప్రతినిధి రోనాల్డ్ ఎల్. జిగ్లర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుత చర్చల సారాంశాన్ని గురించి తనకేమీ సమాచారం లేదని, కాని ఇవి సౌహార్దపూర్వక వాతావరణంలో కొనసాగినట్టు తాను భావిస్తున్నానని అన్నారు.

శ్రీ నిక్సన్ నేడు ఇక్కడనుంచి రోమ్ బయలుదేరి వెళ్లి, అక్కడనుంచి స్వదేశానికి తిరిగి వెడతారు. అయన వాటికన్‌లో పోప్ పాల్‌ను కలుసుకొంటారు. నిక్సన్ డిగాల్‌తో తుది సమావేశం జరపడానికి ముందు నేడు డచ్చైన్సెలర్ యాన్ సుయిస్ కావోటీని కూడా కలుసుకుంటారు.

శ్రీ కీ నిక్సన్‌కు వియత్నాంపై ఆయన విధానాలను గురించి వివరించవలసిందిగా కోరగలరని, పారిస్ శాంతిచర్చలలో ప్రతిష్టంభనను తొలగించడానికి కమ్యూనిస్టులవల్ల తమ పలుకుబడి ఉపయోగించమని డిగాల్‌ను కోరవలసిందిగా కూడా నిక్సన్‌కు విజ్ఞప్తి చేయగలరని డచి జనవియత్నాం అధికారు అన్నారు.

నిక్సన్ దిష్టిబొమ్మల దగ్ధం

ఇది ఇలా వుండగా, వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శకులు నిన్న ఇక్కడ నిక్సన్ దిష్టిబొమ్మలు తగులబెట్టారు. యువకులైన విద్యార్థుల వియత్నాం పతాకాలను ఎగురవేశారు. ప్రదర్శకులు నిక్సన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

—:o:—

గాలిబ్ గ్రంథ ప్రదర్శన

హైదరాబాద్‌లో ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 2: కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీం నేడు గాలిబ్ ప్రదర్శనకు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

గాలిబ్‌కు సంబంధించిన 200 గ్రంథాలను ప్రదర్శనకో ఉంచారు. అందులో కొన్ని అపురూపమైన వ్రాతప్రతులుకూడాఉన్నాయి. గాలిబ్ ప్రాచీన 'క్వసీదా' ప్రతి కూడా ఉన్నదిట. దీనిని—ఇంగాలిబ్‌లో అతి పుటపై వ్రాయబడ్డదట. ఇంగ్లీషులో ప్రాచీన లిపికూడా ఉన్నది.

గాలిబ్ నిధిని ఏర్పాటు చేయాలని శ్రీ యూనస్‌సలీం చెప్పారు.

బంద్ సందర్భంగా ఉద్యోగులకు రక్షణ

ప్రభుత్వం బాధ్యత వహించాలని ఎన్.జి.ఓల కార్యవర్గం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: మార్చి 3వ తేదీ "తెలంగాణాబంద్" రోజున ఉద్యోగుల అందరి ప్రాణాలకు ఆస్తులకు ఎట్టిప్రమాదం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలి, అని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల సంఘం నగర కేంద్రం కార్యవర్గం గురువారం సమావేశమై విజ్ఞప్తి చేసింది.

తెలంగాణ ప్రాంతంలో ప్రధానంగా జంట నగరాలలో శాంతిభద్రతలు సక్రమంగా నిర్వహించబడేట్టు ప్రభుత్వం అన్ని చర్యలను గైకొనవలసివున్నదిలని కూడా కార్యవర్గం గట్టిగా కోరింది. ఉద్యోగులఆస్తులు, ప్రాణాల రక్షణ పూర్తిగా ప్రభుత్వం బాధ్యతఅని పేర్కొన్నది.

తెలంగాణా జిల్లాలలో, ప్రధానంగా జంట నగరాలలో ఎట్టి అవాంతర సంఘటనలు జరిగినా, ఆందోళన నడుపుతున్న వర్గాలవారే పూర్తిబాధ్యత వహించవలసి వుంటుందని మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

భారతప్రభుత్వం యిక్కడి శాంతిభద్రతల పరిస్థితిని జాగ్రత్తగా పరీక్షించి అవసరమైన సమయంలో, ఒక పక్షంలోజలక్రితం జిల్లాలలో జరిగిన సంఘటనలవంటి అమానుష సంఘటనలు జరగకుండా చూడవలసి వున్నదని కూడా రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘం నగర కేంద్రం కార్యవర్గం అభిప్రాయపడింది.

తెలంగాణా బంద్ బలపరచవలదు

నిజామాబాద్ జనసంఘ నాయకుల విజ్ఞప్తి

నిజామాబాద్, మార్చి 2 : నిజామాబాద్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ రామచందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీ మునిపల్లి ధర్మేందర్ నిర్వాహక కార్యదర్శి శ్రీ మందటి సత్యనారాయణరెడ్డి ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, చట్టానికి కట్టుబడే దేశభక్తియుతులైన పౌరులను పెడత్రోవ పట్టించడానికి ప్రత్యేక తెలంగాణా వాదులు చేస్తున్న ప్రయత్నానికి ఎరకావలదని తెలంగాణా ప్రజలకు ముఖ్యంగా నిజామాబాద్‌జిల్లా వాసులకు విజ్ఞప్తి క

తెలంగాణావారు ఇకముందు ఎట్టి అన్యాయం జరగదు

ఖమ్మంలో శ్రీ సిద్ధారెడ్డి స్పష్టీకరణ: దోషాలు చక్కదిద్దడానికి కృషి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 2 :

తెలంగాణాకు ఇకముందు అన్యాయం జరుగదని, గతంలో జరిగిన లోటుపాట్లు ప్రభుత్వం దిద్దుతుందని నీటిపారుదల మంత్రి శ్రీ శేలం సిద్ధారెడ్డి మున్న రాత్రి ఖమ్మంలో పేర్కొన్నారు.

ఆందోళనకు అవసరంలేదు. రక్షణల అమలు విషయంలో అసమానంలేదు. శ్రీ గెల్లా కేశవరావు అధ్యక్షత వహించిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా కావాలన్న నినాదం, యోచన ఆత్మ హత్యా సదృశమైనవన్నారు. ఈ ప్రత్యేక తెలంగాణా కావాలన్న వాంఛ తెలంగాణాకు నాలుగు కోట్ల తెలుగువారికి ప్రమాదకరమని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

ఆందోళన ప్రారంభం కాకముందే రక్షణల గడువును పొడిగించడాన్ని కేంద్రానికి సిఫార్సు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. మిగులు పదవులో ఉన్న ఉద్యోగుల జీతాలు ఆంధ్ర నిధులనుంచి ఇస్తారని, తెలంగాణా నిధులనుంచి కాదని స్పష్టం చేశారు.

తెలంగాణా ప్రాంతంలో ఆర్థికాభివృద్ధి రాష్ట్ర పారిశ్రామికీకరణ ద్వారా జరుగగలదని పటిష్టమైన నాయకత్వం, సుస్థిర ప్రభుత్వం, ప్రశాంత వాతావరణం దానికి ముఖ్యావసరములని ఆయన వివరించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో నేడు ఇవి మనకు లభిస్తున్నాయన్నారు.

అఖిలభారత రాజకీయాలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రముఖస్థాన వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు స్థాపించాలని కేంద్రం యోచిస్తున్నది. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి అనేకమంది ప్రయివేటు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు.

ప్రత్యేక రాష్ట్రం కావాలనే నినాదాన్ని ఖండించి రక్షణల అమలుకు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దలకు, ముఖ్యమంత్రికి లోబడ్డ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

మిగులు నిధులన తెలంగాణాలోనే అయిదు సంవత్సరాలలోగా వెచ్చిస్తారని మంత్రి చెప్పారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. అనంత రెడ్డి మంత్రికి తదితరులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు కాలిపాక కిషన్‌రావు, ఎల్లా ప్రగడ కృష్ణమూర్తి, వండ్యాల సత్యనారాయణరావు, బి. సత్యనారాయణరావు, ఎం. ఎల్. ఏ., కె. శాంతయ్య ఎం.ఎల్.ఏ. రావెళ్ల శంకరయ్య, హీరాలాల్ మోరియా, ఎం.ఎల్.సి. కందిబండి యాదగిరి రావు, జనార్దనరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. వేర్పాటు ఉద్యమాన్ని వారు ఖండించారు. [illegible] ప్రజలకు [illegible] వారు. [illegible] వారికు మళ్లవద్దని విద్యార్థులకు [illegible] విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా నాయకుల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : ప్రత్యేక తెలంగాణా వాదాన్ని ఖమ్మంజిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు పలువురు, ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా గర్హించారు.

ఈ సంయుక్త ప్రకటన శ్రీయుతులు గోగినేని సత్యనారాయణరావు, ఎం.ఎల్.ఏ., డి. వెంకయ్య, ఎం.ఎల్.ఏ., కె. శాంతయ్య, ఎం.ఎల్.ఏ., కె. రామయ్య కె. కన్నయ్య, ఎం.ఎల్.ఏ. హీరాలాల్ మోరియా ఎం.ఎల్.సి. శ్రీమతి రాధాభాయ్ ఎం.పి. ఎల్. నరసయ్య (ఖమ్మంజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు), శ్రీ కె. అనంతరెడ్డి, పి. సత్యనారాయణరావు (జిల్లా సహకార వినియోగదార్ల స్టోర్స్), జనార్దన్ రెడ్డి (జిల్లా న్యాయవాది సంఘం అధ్యక్షులు), కాలిపాక కిషన్‌రావు (మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు), ఆర్. శంకరయ్య, ఎల్. వెంకటేశ్వరరావు.

వీరు తమ సంయుక్త ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొంటున్నారు: ఆంధ్రప్రదేశ్‌లోని నాల్గుకోట్లమంది తెలుగు ప్రజలకు లత్మ హత్యా సదృశమైన ప్రత్యేక తెలంగాణా వాదాన్ని, కొందరు స్వార్థ ప్రయోజనపరులు చేస్తూ ఉండడాన్ని మేము తీవ్రముగా గర్హిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడటంతో, వివిధ రాష్ట్రాలలో, చెల్లాచెదురై ఉంటున్న తెలుగు ప్రజలంతా ఒకే రాష్ట్రంలో పొరుగుగా సమైక్యం అయి, పెద్ద నాయకులు కాంక్షించిన లక్ష్యం ఈడేరినది. ఆ విధంగా చరిత్రలో ప్రప్రథమంగా, తెలుగు ప్రజలు తమ భాషను, సంస్కృతిని, సాంఘిక అభ్యుదయాన్ని సంపాదించుకొనుటకు సదవకాశం వచ్చింది. విరివైన సహజ సంపదలవలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శీఘ్ర ఆర్థికాభివృద్ధికి అన్ని విధాల అవకాశాలు ఉన్నవి.

అయితే రాష్ట్రం ఏర్పాటు సమయాన తెలంగాణా వెనుకబడినదనుచు భుష్కాకి ప్రాంత ప్రజల భయసందేహాలను నివారించేందుకుగాను ఉద్యోగాలు, విద్యా, తెలంగాణా రెవిన్యూ వినియోగం మున్నగు విషయాలలో కొన్ని హామీలు ఇవ్వబడినవి. అయితే కొన్ని సంవత్సరాలుగా ఈ హామీలు అమలులో కొన్ని లోపాలు సంభవించినవి.

ఈ లోపాలను సరిదిద్దుటకు ఇటీవలి మధ్యలో ముఖ్యమంత్రి స్వయంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు హామీలు అమలుకు సంతకాలుచేస్తూ ఆ అఖిలపక్ష సమావేశం ఒప్పందం ద్వారా రక్షణలన్నీ అమలు చేయగలమని ముఖ్యమంత్రి హామీ తెలిపింది. ఇది నారికి ఆమోదనీయం కాలేదు.

కొత్త పరిశ్రమలకు పన్ను రాయితీలు

తగినంతగాలేవని శ్రీ భానుప్రసాద్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 2: 1969—70 కేంద్ర బడ్జెట్‌లో జనపనార, తేయాకు, వెజ్రాల పై ఎగుమతి సుంకంలో రాయితీ యివ్వనందుకు, కొత్త పరిశ్రమలకు మరో అయిదేళ్ళ పాటు పన్నులు లేకుండా చేసినందుకు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ భానుప్రసాద్ హర్షం వెలిబుచ్చారు.

అయితే పరిశ్రమలలో తగినంతగా పెట్టుబడులు పెట్టడానికి ఈ చర్యలు సరిపోవని ఆయన అన్నారు.

వ్యవసాయ సంబంధపై పన్ను విధించడం అనేది పన్నుల విధానంలో కొత్త అధ్యాయమని, అయితే వ్యవసాయోత్పత్తి మెరుగు అవుతున్న సమయంలో ఎరువులు, విద్యుత్ పంపులు మొదలైన వాటిపై పన్ను విధించడం శోచనీయమని ఆయన అన్నారు.

ప్రత్యక్ష, పరోక్ష పన్నుల పెంపుదలవల్ల మధ్యతరగతి ఆదాయపు వర్గాలు, స్వల్పాదాయ వర్గాలు బాగా దెబ్బతినగలవని ఆయన చెప్పారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. చౌదరి ఒక ప్రకటన చేస్తూ, విద్యుచ్ఛక్తి పై 20 శాతం లేవీ విధించడం పురోగతి పై పన్ను విధించడమేనని, పారిశ్రామిక వ్యయం పెరుగుదలకు, తద్వారా జీవన వ్యయం పెరుగుదలకు అది దారి తీయగలదని అన్నారు. ఖండసారి చక్కెరపై కొత్త పన్నువల్ల బాగావెనుకబడిన ప్రాంతాలలో చక్కెర పరిశ్రమ అభివృద్ధి దెబ్బతినగలదని ఆయన అన్నారు.

— — o:o — —

రాజధానిలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, మార్చి 2 : నిన్న అర్ధరాత్రినుంచి నలుగురుకంటే ఎక్కువమంది చేరడాన్ని, పూరేగింపులను నిషేధించే ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. మార్చి ఎనిమిదవ తేదీ వరకు ఆ ఉత్తర్వు అమలులో ఉంటుంది.

తెలంగాణాలోనే అధిక పురోగతి

గత 12 సంవత్సరాల్లో జరిగిన కార్యక్రమాలపై జనసంబంధశాఖ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : "ఆంధ్రప్రదేశ్ యేర్పడ్డాక 12 ఏండ్లలో తెలంగాణా అభివృద్ధి కొట్టవచ్చినట్లుగా కంటికి కనిపిస్తున్నది. వాస్తవమైన పరిస్థితులు ప్రజలు అంతా గ్రహించడం అవసరం. అప్పుడే పరస్పర మైన అవగాహన, మైత్రి రాష్ట్రంలో నెలకొల్పబడగలదు" అని జనసంబంధశాఖ "తెలంగాణకు సంబంధించిన, తెలంగాణా గూర్చి కొన్ని వాస్తవాలు" అని ప్రచురించిన కరపత్రంలో తెలియజేశారు.

ఆ కరపత్రంలో యింకా యీ విషయాలు వున్నాయి : "తెలంగాణా ప్రాంతము సత్వర ఆర్థిక అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నది. రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రాంతంలో 124 కోట్ల 18 లక్షలు ఖర్చుపెడితే తెలంగాణా ప్రాంతంలో 64 కోట్ల 42 లక్షలు ఖర్చుపెట్టారు. మూడవ ప్రణాళికలో ఆంధ్రలో 205 కోట్ల 82 లక్షలు ఖర్చు పెడితే, తెలంగాణాలో 146 కోట్ల 60 లక్షలు ఖర్చుపెట్టారు. 1966—69 దాకా మూడు యేండ్లలో ఆంధ్రలో 130 కోట్ల 33 లక్షలు ఖర్చుపెడితే, తెలంగాణాలో 102 కోట్ల 57 లక్షలు ఖర్చు పెట్టారు.

రెండు, మూడు ప్రణాళికలలో పెద్ద, మధ్యరకం నీటివనరులకు ఆంధ్రప్రాంతంలో 94 కోట్ల 90 లక్షలు (63.1 శాతం), తెలంగాణాలో 55 కోట్ల 54 లక్షలు (36.9 శాతం) ఖర్చుపెట్టారు. 1957 మార్చి ఆఖరుకు తెలంగాణాలో 18 గ్రామాల్లో విద్యుత్ వున్నది. 1968 మార్చి ఆఖరుకు 1494 గ్రామాల్లో విద్యుత్ అందుతున్నది. 1957కు 231 బావులకు విద్యుత్ అందితే, 1968 ఆఖరుకు 30301 బావులకు విద్యుత్ అందుతున్నది.

ఈ యేడాదిలో రాష్ట్రమంతటిలో 1321 గ్రామాలలో విద్యుత్ ఘన్తుంటే, వీటిలో 633 గ్రామాలు తెలంగాణాలోనే వున్నాయి. మరో 455 గ్రామాలకు కొత్తగా విద్యుచ్ఛక్తి యివ్వాక యీ యేడాది ఆఖరుకు తెలంగాణాలో 1939 గ్రామాలలో విద్యుత్ అందుతున్నది. రాయలసీమలో 1383 గ్రామాలకు, కోస్తాఆంధ్రలో 2666 గ్రామాలకు విద్యుత్ అందుతున్నది. తెలంగాణాలో 13000 బావులకు, రాయలసీమలో 11531 బావులకు, కోస్తాఆంధ్రలో 14469 బావులకు విద్యుత్ ఇవ్వబడుతున్నది. అనగా యీ సాలు ఆఖరుకు తెలంగాణాలో 43301 బావులు, రాయలసీమలో 43010 బావులు, కోస్తాలో 44068 బావులకు విద్యుత్ అందుతుంది.

తెలంగాణాలోనే పారిశ్రామిక అభివృద్ధి

రాష్ట్రంలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిలో చాలాభాగము హైదరాబాద్, తెలంగాణా ప్రాంతంలోనే జరిగింది. ఈ కాలంలో తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు 84 కోట్ల 40 లక్షల రూపాయలు వున్నది. ఆంధ్రలో 41 కోట్ల 77 లక్షలు, కేంద్ర పెట్టుబడులు వున్నాయి. వ్యక్తిస్వామ్య రంగంలో పెట్టుబడులుగూడా తీసుకొంటే గత రెండు ప్రణాళికలలో రాష్ట్రంలో జరిగిన పారిశ్రామికాభివృద్ధి చాలాభాగము హైదరాబాద్ నగరం చుట్టుపట్ల జరిగినట్లు తెలియగలదు. తెలంగాణా జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనేకచర్యలు తీసుకొన్నది. 15పారిశ్రామికవాడలను నెలకొల్పింది. రామగుండంలో ఒక వస్త్రపారిశ్రామికవాడను నెలకొల్పింది.

గత 10యేండ్లలో రస్తాలు వేయుటం తెలంగాణాలో ప్రశంసనీయంగా జరిగింది. 1956—57 లో 3647 మైళ్ళ రస్తాలు వున్నచోట, 10 యేండ్ల తరువాత 9024 మైళ్ళ రస్తాలు వచ్చాయి. అనగా 147శాతం అభివృద్ధి జరిగింది.

అనుపత్రి పడకలు చూసినా 83.4 శాతం అభివృద్ధివుంది. 1956—57లో 5215 పడకలు వున్నచోట 1965—66 కు 9563 పడకలు పెరిగాయి.

ప్రాథమిక పాఠశాలల సంఖ్య 1956—57 లో 7684 వుంటే, 1966—67కు 10807కు పెరిగాయి. అనగా 40.6 శాతం అభివృద్ధి జరిగింది.

పది సంవత్సరాలలో బడుల సంఖ్య 169 నుండి 1087కు, ఉన్నత పాఠశాల సంఖ్య 105 నుంచి 1055కు, కళాశాల సంఖ్య వృత్తికళాశాల సంఖ్య 30 నుండి 80కి పెరిగింది. సాంకేతిక, ఇంజనీరింగ్ కళాశాలల సీట్లసంఖ్య 185 నుంచి 677 కు, పాలిటెక్నిక్‌కు సీట్లసంఖ్య 370 నుంచి 1370కి, వైద్యకళాశాలల సీట్లసంఖ్య 158 నుంచి 420కి పెరిగింది. అనగా ఇంజనీరింగ్‌లో 266 శాతం, పాలిటెక్నికులో 270 శాతం, వైద్యకళాశాలల్లో 166 శాతం అభివృద్ధి జరిగింది.

రాష్ట్రంలో పొగాకు సాగు

హెచ్చుభూమిలో జరిగినట్లు వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్రప్రదేశ్‌లో 1968 డిశంబరు ఆఖరు వరకు పొగాకు సేద్యంచేసిన భూమి విస్తీర్ణం 4,82,800 ఎకరాలు. గత సంవత్సరం ఇదేకాలంలో 4,08 900 ఎకరాలలో పొగాకు పండించబడింది. అనగా అప్పటికంటె 18 శాతం హెచ్చు విస్తీర్ణంగల భూమిలో పొగాకు సేద్యం జరిగింది.

పొగాకు ముఖ్యంగా రాబీపైరు. అక్టోబరులో నాట్లు పడతాయి. ఇది పొగు చేయబడేజిల్లాలలో ప్రధాన మైనది. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, ఖమ్మంజిల్లాలు. రాష్ట్రంమొత్తములో పొగాకు సాగయేభూమిలో 55 శాతం ఒక్కగుంటూరు జిల్లాలోనే వున్నది.

గత సంవత్సరం కంటే హెచ్చుగా జరిగిన సాగు ఒక్క కర్నూలుజిల్లాలో మినహా, అన్ని జిల్లాలలోను జరిగింది. ఆ జిల్లాలలో పొగాకు నాట్ల సమయంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగ ఉండటంవలన సాగు భూమిహెచ్చుకావటానికి ప్రధానంగా కారణం అయింది. కృష్ణాజిల్లాలో నందిగామ తాలూకాలో ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఎక్కువ శాఖలను నెలకొల్పినందున నిత్యకృషి పొగాకు వృద్ధిఅయి పొగాకుసాగుభూమి ఎక్కువ అవటానికి దారితీసింది.

దొరపొగాకుకు లాభదాయకమైన ధరలు వుండటంవలన గుంటూరు, నెల్లూరుజిల్లాలలో సాగుభూమిహెచ్చు అయింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో ధరలు లాభసాటిగా వుండటంతోపాటుగా ఆ జిల్లాలోని ఆలంపురంతాలూకాలోరాజోలిబండకాల్వకింద ఆయకట్టు బాగా అభివృద్ధి చెందడంతోసాగుభూమి విస్తీర్ణం కూడా పెరిగింది. ఆ ప్రాంతంలో పొగాకు మాగాణికింద సాగు అవుతున్నది. ఖమ్మం (కంభం మెట్టు) జిల్లాలో హామీలాగా సరవపంటవేసే భూమిలోపొగాకు వేయటంవలన యీ విస్తీర్ణంపెరగటానికి కారణంఅయింది.

కర్నూలు జిల్లాలోని గిద్దలూరు, కోయిలకుంట్ల తాలూకాలలో అక్టోబరులో వర్షపాతం సరిగా లేకపోవటంతో కర్నూలు జిల్లాలో పొగాకువేసిన భూమి తగ్గిపోవటం జరిగింది.

ములుగు, వరంగల్లుతాలూకాలోవాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవటంతో వరంగల్లు జిల్లాలో కూడా పొగాకు వేసిన భూమితగ్గింది.

ధర్మవీర బదలీకి కేంద్రం నిరాకరణ

బెంగాల్ ఐక్యసంఘటనప్రభుత్వ అభ్యర్థనపై ప్రధానితో చవాన్ చర్చల పర్యవసానం

న్యూఢిల్లీ, మార్చి 2: పశ్చిమబెంగాల్ ప్రస్తుత గవర్నర్ శ్రీ ధర్మవీరను మార్చే విషయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ చర్చించినట్లు తెలిసింది.

శ్రీ ధర్మవీరకు ఐక్య సంఘటన [illegible] కు మధ్య సంబంధాలు దెబ్బతిని ఉండటం దృష్ట్యా, ఆయనను (శ్రీ ధర్మవీరను) పశ్చిమ బెంగాల్‌నుంచి తరలించాలని "సూత్రప్రాయంగా" నిర్ణయం జరిగినట్లు ఇక్కడకు అందిన సూచనలు తెల్పుతున్నాయి.

అయితే శ్రీ ధర్మవీరను ఎప్పుడుమార్చాలి, ఆయన స్థానంలో ఎవరిని నియమించాలి అన్న విషయంలో ఇంకా నిర్ణయం జరుగలేదు.

శ్రీ ధర్మవీరస్థానే నియమించడానికికొందరి పేర్లు చర్చకు వచ్చినట్లు తెలిసింది.

శ్రీ ధర్మవీర స్వయంగా హార్బిసు కోరిన సమయం తెలిసిందే. తమను పశ్చిమబెంగాల్ నుంచి సూర్యసలసిందని గత అక్టోబరు సూచనలో ప్రధానమంత్రిని ఆయన కోరారు. అయితే మరికొంతకాలం ఆ పదవిలోనే కొనసాగవలసిందిగా శ్రీ ధర్మవీరను కోరడం జరిగింది.

ఈ విషయం ఒక సావధాన తీర్మానం ద్వారా సోమవారంనాడు పార్లమెంటులో ప్రస్తావనకు వస్తుందని భావించబడుతున్నందువల్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో సభవారికి చెప్పవలసి ఉంటుంది. కాబట్టి శ్రీ చవాన్, ప్రధాన మంత్రిని సంప్రదించారు.

మార్చి 6వ తేదీ లోగా గవర్నర్‌ను మార్చవలసిందని ఐక్య సంఘటన ప్రభుత్వం కేంద్రానికి చేసిన అభ్యర్థనల మీద చర్చకు వచ్చినట్లు తెలిసింది.

రాష్ట్రపతికి పశ్చిమబెంగాల్ మంత్రిపర్గం విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 2 : మార్చి 6వ తేదీన పశ్చిమ బెంగాల్ శాసనసభ సమావేశం ప్రారంభమయ్యేలోగా గవర్నరు శ్రీ ధర్మవీరను వెనక్కు పిలువవలసిందిని పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నిన్న సమావేశంలో రాష్ట్రపతిని అర్థించింది.

ఈ విజ్ఞప్తిని ఒక టెలిగ్రాం ద్వారా రాష్ట్రపతికి అందజేసినట్లు సమాచార మంత్రి శ్రీ జ్యోతి భట్టాచార్య పత్రికా విలేఖరులకు తెలిపారు.

టెలిగ్రాం నకలును ప్రధానమంత్రికి పంపినట్లుకూడా ఆయన చెప్పారు.

"ఈ అభ్యర్థనను మన్నించకపోయినట్లయితే మేము రాజ్యాంగ విషయమై చరిత్రను సృష్టిస్తాం" అని శ్రీ భట్టాచార్య అన్నారు.

నీటిపారుదల మంత్రి శ్రీ విశ్వనాథముఖర్జీ ఇలా అన్నారు : తీర్మానంలో పొందుపరచిన కోరికను కేంద్రం మన్నిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. కేంద్రం మన్నించక పోతే కొన్ని పరిణామాలు సంభవిస్తాయి.

ఇంత స్పష్టమైన వ్యవధిలో ఆ కోరికను నెరవేర్చే వీలు ఉంటుందా ? అని ప్రశ్నించగా శ్రీ ముఖర్జీ పత్రికా విలేఖరులకు ఇలా చెప్పారు: ఎన్నికైన మంత్రివర్గాన్ని అయిదు నిముషాలలో బర్తరఫ్‌చేసి, ఆ మర్నాడే ఆ మంత్రివర్గ సభ్యులను కొట్టివేయగలిగినప్పుడు ఈ విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి ఎక్కువ వ్యవధి ఎందుకు కావాలో కాలం తోచదు.

చెంగల్వరాయనాయుడు హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 2 : తెలంగాణాలోగాని, ఆంధ్రలోగాని స్టేషన్లు, బస్సులు ప్రభుత్వ ఆస్తులాన్నీ ఆటే ఏమీ చేసినా నష్టపడేది ఆ ప్రాంత ప్రజలే గనుక, ఇటువంటి విధ్వంసక చర్యలకు పాల్గొనవద్దని శ్రీ ఎన్. పి. చెంగల్వరాయనాయుడు (ఎం. పి) ఇవ్వాళ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆనాటి మనుకబడిన తెలంగాణా, ఆంధ్ర ప్రాంతములు ఒకవంక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, సంకోచవంక పున్న ఆస్తులను పాడుచేసుకోవటము వివేకం కాదని శ్రీ రాయనాయుడు అన్నారు.

విద్యార్థులు ప్రశాంతంగా ఆలోచించి భావిపురోభివృద్ధిని గురించి నమ్మ విలువించి సద్వినియోగ పర్చుకోవలసిందిగా శ్రీ చెంగల్వరాయనాయుడు విన్నవించారు.

రాష్ట్రంలోహాస్టళ్లు నిరవధిక సమ్మె

నేడే ప్రారంభం: స్టైపెండ్ పెంచాలనడం న్యాయసమ్మతం కాదని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, మార్చి 2.

తమకు ఇస్తున్న రు. 150 ల స్టయిపెండ్‌ను రు. 250 లకు పెంచాలని కోరుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న సుమారు 1100 మంది హౌస్ సర్జన్లు బోమ వారం నుంచి నిరవధికంగా సమ్మె జేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో హౌస్ సర్జన్లకు ఇచ్చిన స్టైఫండ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో ఇస్తున్నదానికంటే హెచ్చుగా ఉన్నందున వారి కోరిక ఎంతమాత్రం న్యాయసమ్మతమైనది కాదని ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. (యు.ఎన్.ఐ.)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ. 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15. మ. 1.30, సా. 6, రా 9.00.

మంగళవారం, మార్చి 4

హైదరాబాద్ — ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 విజయవాడవారి 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 విజయవాడవారి

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 పద్యపఠనం 7.30 లలిత సంగీతం 7.45 వార్తాసాహితి 8.00 మీరు కోరినపాటలు 8.30 గానసుధ 9.15 నూలతి పద్మనాభరావు 9.30 విజయవాడ వారి 10.35 జనగణమన.

హైదరాబాద్ — బి

కడప (333.3 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

(283 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగుణ సంగీతం 7.00 ప్రభాకరి

మ. 2.00 శాస్త్రీయ సంగీతం 2.20 శాస్త్రీయ సంగీతం.

రా. 8.00 ప్రసంగం 8.25 వాద్యసంగీతం 9.00 చిత్రపటం 10.00 ప్రభాకరి 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలపనులు 7.15 ఎస్. కళావతి వీణ 7.45 సంగీత శబ్దం 8.30 జె. వి. బ్రహ్మానందం

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తావాహిని 8.00 ఫుట్పాత్ సమీక్ష 8.15 ఢిల్లీ నుండి రిలే 8.30 [illegible] 9.15 లలితసంగీతం 9.30 [illegible] 10.35 జనగణమన.

మద్రాసు — ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతపుంజం 7.30 బి. రాజు అయ్యర్ 8.45 గీతమంజరి 9.15 గోటువాద్యం 9.45 గాత్రం 10.30 పెమాలై : నాదస్వరం.

మ. 12.00 గోటువాద్యం 12.20 ఎ. కె. పాంబణం 1.00 స్త్రీలకు 1.40 వాద్య గోష్ఠి

సా. 6.45 చిత్రగానం 8.00 ఆటల పోటీ 8.15 దూరదర్శన్ నిడు 8.45 సూపకం 9.15 గాత్రం 11.00 జనగణమన.

ఆంధ్రపత్రిక

శ్రీ సౌమ్యనామ సంవత్సర

పూర్ణశాస్త్రీయ పంచాంగము

"దైవజ్ఞ భూషణ, కాశీపండిత, గణక చక్ర సార్వభౌమ"

శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి

సిద్ధాంతిగారిచే గుణించబడి

త్వరలో విడుదల కానున్నది.

ప్రతి 1-కి 0-75 పై.

ప్రతులకు మా నూస్ ఏజంట్లను, హిగ్గింబాతమ్స్ బుక్ స్టాల్స్‌ను సంప్రదించండి.

మేనేజరు,

ఆంధ్రపత్రిక.

అమోనియం సల్ఫేట్ ఫర్టిలైజర్

వ్యవసాయము మరియు తోటల అభివృద్ధి పనులకు ధారాళముగా అమ్మకమునకు

రౌర్కెలా, భిలాయ్, దుర్గాపూరు

నందలి హిందూస్థాన్ స్టీల్ ప్లాంట్ వద్ద లభించు

110 టన్నులు మరియు అంతకు పైబడి

రవాణాకరింపబడగలదు

వ్యాపార వివరములకు [illegible]

సేల్సు మేనేజరు,

ఫర్టిలైజర్స్ & కెమికల్స్ డివిజన్,

హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్

4 చౌరంగీ స్క్వేర్,

కలకత్తా—1.

ఫోన్ : 22 0931 తంతి : ISPAT

ఉదితము

ఒక విడ్డూరమైన 15-పీస్ అలంకారపు బెంగాల్ పాటరీస్ టీ-సెట్టు

ప్రతి యొక్క ఉషా కుట్టు మిషన్ తోనూ

ఆంధ్ర ప్రదేశ్ లోపలి నగదు బేరాలకు మాత్రమే



త్వరపడండి ఇప్పుడే ; ఈ అపూర్వమైన ఉచిత బహుమతి దొరికెడి అవకాశమును సదుపయోగ పరచుకొండి—ఫిబ్రవరి 1 తేదీనుంచి మార్చి 23, 1969 వరకు అవకాశముంది.

చయచేసి ఉషా కొనండి దానికి మించిన దానిని కొనలేరు

దినఫలం

నూతన వ్యవహారాలు: మార్చి 3 సోమవారం— మంచిది కాదు. 4 మంగళవారం— ఉదయం గం. 10.47 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు.

ప్రయాణాలకు: మార్చి 3 సోమవారం తిథి మంచిది కాదు. నక్షత్రం సామాన్యం. (ధ్వాంక్షయోగం మంచిది కాదు) 4 మంగళవారం— ఉదయం గం. 10.47 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. (ధూమయోగం మంచిదికాదు.) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: మార్చి 3— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. భగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో అధికవ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో ఎందువలనో యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. ఉద్యోగంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

3-3-1969 సోమవారం

శ. సం. 1890 ఫాల్గుణమాసం—12

మేషం

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన యత్నం చేయవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సహవాసంతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

మిత్రులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకు ఏర్పడతాయి. ఇతరుల మీద ఆధారపడి వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సినిమాలకి లేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలించగలదు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మకరం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో ఎవరినీ విశ్వసించగా నమ్మడం తగదు. ఆరోగ్యం బాగా ఉండదు. ఆదాయం కలుగుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకు ఏర్పడతాయి. ఇతరుల మీద ఆధారపడి వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్

—:o:—

నెల్లూరులో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్

నెల్లూరు, మార్చి 2: నెల్లూరు పట్టణంలో విద్యుత్ సరఫరా విషయంలో తక్కువ వత్తిడి ఏ ఇబ్బందిని తొలగించడానికి నెల్లూరు పట్టణ పరిసరాలలోగల గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అటంకాన్ని తొలగించడానికి నెల్లూరులో 66/11 కె. వి. సబ్ స్టేషనును నెలకొల్పారు. తుమ్మలపెంట నెల్లో దానిని ఏర్పాటు చేయడం జరిగింది. [illegible] సబ్ స్టేషన్ 7500 కె. వి. విద్యుత్ [illegible] కలిగింది. నిన్న జరిగిన ఉత్సవసభకు నెల్లూరు [illegible] ఇంజనీర్లు శ్రీ ఎం. శ్యాసు, శ్రీ [illegible] పత్రికలు హాజరయినారు.

[illegible] కార్యక్రమాల్లో ఏర్పడిన పోటాలు. వృత్తిలో ఆదాయం [illegible]. ప్రయాణాలలోనవలన [illegible] గౌరవం లభిస్తుంది. [illegible] కులు మాత్రం జాగ్రత్తగా [illegible]

[illegible] చికాకులు [illegible] పోటీ వ్యవహారం చేసికొనడం తగదు. ప్రయాణము కలుగుతుంది. ఆరోగ్యం బాగా [illegible] పెండుగల [illegible] ఏర్పడుట. రాష్ట్రపతి [illegible] కోటాగా 25 వేల టన్నుల [illegible] పంచదారను ఇవ్వాలని కేంద్రం నడు [illegible] చింది.



అవనిగడ్డ గాంధీక్షేత్రములో గ్రంథాలయానికి శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీ మండలి వెంకటకృష్ణారావుగార్లు కూడా ఈ చిత్రంలో ఉన్నారు

తెలంగాణ అభివృద్ధి- కొన్ని ప్రశ్నలు

తెలంగాణా అభివృద్ధిని గురించి, ఇప్పుడిది కాదు, గతంలో ఏం జరిగిందీ ఒక్కసారి చరిత్రను పరిశీలించి చూస్తే మనకు కొన్ని వాస్తవాలు కానవస్తాయి. గతంలో నిజాం పరిపాలనను అందరూ నిరసించారు. విమర్శించారు. ఖండించారు. కాని ఆ నిజాం పరిపాలనాకాలంలో జరిగిన కొన్ని ఏర్పాట్లు— ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన, హుస్సేన్ సాగర్— ఉస్మాన్‌సాగర్‌ల నిర్మాణం నేటి శాసన సభాభవనానికి దూరపక్కన, సాలార్‌జంగ్ మ్యూజియంలో చేసిన కళాఖండాలు పాత్రాలకు అభివృద్ధినిరి ఏర్పాటు వగైరాలు ఈనాడు ఒక్క తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమేకాదు. మొత్తం భారతదేశానికి గర్వకారణాలుగా వున్నాయి. సాంస్కృతికపరంగా కూడా వున్నాయి. ఆర్థికపరంగా కూడా అభివృద్ధి సూచిలుగా వున్నాయి.

ఈ నిర్మాణాల వెనుక సర్—అక్బర్ హైదరీ, మీర్జా ఇస్మాయిల్, చటారీనవాబు—సర్ విశ్వేశ్వరయ్య, సర్ఆలీ నవాజ్‌జంగ్ సాలార్ జంగ్‌వంటి పరిపాలనాదక్షులు నిపుణులైన ఇంజనీర్లు వున్నారు. వీరందరూ దూరదృష్టిగల వి జ్ఞులు. సర్వజన శ్రేయోభిలాషులు. మనం గతంలో చెప్పుకున్నట్లు అది 'నిజాం నిరంకుశ పరిపాలనా'' కాలం అయినా, వారు దూరదృష్టితో తమ పథకాలను రూపొందించారు. సర్వజన ప్రయోజనకరమైన కొన్ని సౌకర్యాలను తెలంగాణ వారికి కలిగించారు.

కాని అకస్మాత్తుగా తెలంగాణాలో గ్రామీణ ప్రాంతాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. విద్యా వసతులు లోపించాయి. హెచ్చుమంది ఆర్థిక పీడితులు అయ్యారు. ఆ కారణాన తెలంగాణాలో పెక్కు ప్రజా ఉద్యమాలు విజృంభించాయి. ఆ పోటీ చరిత్రలో ఇది ఒక రకి చెందిన పుట్టుక.

ఆనాటి చరిత్రలోనే మరొకరకమైన పుట్టుకలూ వుంటాయి. అది సర్ అక్బర్ హైదరి— మీర్జా ఇస్మాయిల్— చటారీ నవాబులవంటి [illegible] ప్రజల్లో స్వేచ్ఛాభావాలతో వచ్చిన తిరుగుబాట్లు, కల్లోలాలు, పదవీ పరిత్యాగాలు వగైరాలు.

అలాంటప్పటికి, ఆ నాడు ఆ పెద్దలు చేసిన సత్కార్యాల ఉత్తమ విధానాల ఫలితాలు ఈ నాడు అందరూ అనుభవిస్తున్నారు. సమర్థవంతగా అని 'తమిళ్'' అని చెప్పుకుంటున్నారు.

అందుచేత్తనే నేడు ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతాన్ని గురించి ఆలోచించవలసిందే. తెలంగాణా మిగులు నిధులు వచ్చి? ఎందరు నాన్‌ముల్కీలకు ఉద్యోగాలు లభించారు? ఎందరు ముల్కీలకు ప్రమోషన్‌లు రాలేదు? అనుకూలం. తెలంగాణా అభివృద్ధికి, ఆ ప్రాంతం పరిస్థితులనుబట్టి అనుసరించదగిన విధానాలు ఏమిటి? వాటిని ఎవ్వరు ఎందుకు ఏకాలంలో రూపొందించారు? ఎవ్వరు రూపొందించలేదు? దానికి కారణాలు ఏమిటి? అని మాత్రమే.

అసలు ఆర్థిక ప్రణాళికల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ జనసంక్షేమాలలోకి తలమంచిదికాదు. ఆంధ్రప్రదేశ్ అవతరణ రెండు దశలుగా జరిగింది. ఒకటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి ఆంధ్రప్రాంతం విభజన. రెండు: ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంనుంచి తెలంగాణా ప్రాంతం వేరుకరణ. ఇందులో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం నాటికి తొలివంచర్ల ప్రణాళిక (1951—1953) దాదాపు సగం పూర్తి అయిపోయింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి రూపొందించిన తొలివంచర్ల ప్రణాళికలోని ఆంధ్ర జిల్లాల భాగమే ఆంధ్రరాష్ట్ర తొలివంచర్ల ప్రణాళిక అయింది. ఇది ఆంధ్రప్రాంతం అవసరాల రీత్యా రూపొందినదిగాదు. ఇక 1956లో ద్వితీయ పంచవర్ష ప్రణాళికను తయారు చేయబడుతున్న సమయంలో హైదరాబాద్ విభజన, ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. అప్పుడు ఉమ్మడి హైదరాబాద్‌కు తయారైన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని తెలంగాణా భాగం పథకాలుకూడా చేరి, ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అయింది. ఈ భాగం కూడా మొత్తం హైదరాబాద్ రాష్ట్రాన్ని దృష్టిలో పుంచుకొని తయారు చేసినదే కాని, విడిగా తెలంగాణా అవసరాలనుదృష్టిలో పుంచుకొని సిద్ధంచేసిందికాదు.

అంటేఏమంటే, రెండు పంచవర్ష ప్రణాళికా కాలంలో అటు ఆంధ్రప్రాంతంకాని, ఇటు తెలంగాణా ప్రాంతంకాని, తన అవసరాలను బట్టి తయారైన లభివృద్ధి పథకాలను 1961 వరకు అమలు జరుపుకొనలేదన్నది మనమిప్పుడు గుర్తించుకోవాలి. అంతవరకు అటు ఉమ్మడి మద్రాసులో రాజాజీ ప్రభుత్వం తయారు చేసిన పథకాలను ఆంధ్రరాష్ట్రంలో ప్రకాశం, గోపాలరెడ్డి మంత్రివర్గాలు అమలుజరిపాయి. ద్వితీయ ప్రణాళికను సిద్ధంచేశాం. కర్నూలు నుంచి హైదరాబాద్ రాష్ట్రంలో జూర్రుల, మండ్రివర్గం తొలి ప్రణాళికను అమలు జరిపింది. ద్వితీయ ప్రణాళికను సిద్ధంచేసింది.

ఇలా గోపాలరెడ్డి మంత్రివర్గం, జూర్రుల మంత్రివర్గం సిద్ధం చేసిన ద్వితీయ ప్రణాళికను 1956 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో సంజీవరెడ్డి మంత్రివర్గం, సంజీవయ్యమంత్రివర్గం అమలుజరిపాయి. ఆ తర్వాతనే కేవలం ఆంధ్రప్రదేశ్ అవసరాలను దృష్టిలో పుంచుకుని ఆ పథకాలు రూపొందే అవకాశం తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంనుంచి ప్రజాస్వామ్య పద్ధతిలోనికి లభించింది. అలా లభించిన అవకాశంలో తెలంగాణాకు పూర్తి న్యాయం జరిగిందాలేదా అన్నది పరిశీలించి తెలుసుకోవడం అవసరం.

ఈ కాలంలోనే తెలంగాణా ప్రతినిధులైన మంత్రులు, ప్రణాళికలకాలకు మంత్రులుగా వున్నవారు "తమ'' తెలంగాణాట్ల చూపిన ''ప్రత్యేకశ్రద్ధ''ను, తెలంగాణా అభివృద్ధికి కోసం రూపొందించిన ప్రత్యేక విధానాలను గురించి ఇప్పుడు ప్రజలకు చెప్పవలసిన అవసరం ఏర్పడింది.

ఎందుచేతనంటే, ఆంధ్రరాష్ట్రం ఏర్పడి నప్పుడు ఉపముఖ్యమంత్రిగావున్న శ్రీ సంజీవరెడ్డి రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక పథకాలను రూపొందించి అమలు జరిపారు. అందులో మూడు నిర్ణయాలు ముఖ్యమైనవి. ఒకటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఏర్పాటైన రాయలసీమ అభివృద్ధి బోర్డును రద్దు చేయడం ఇలా బోర్డు అనేది వుంటే దానివల్లనష్టాలు జరుగుతాయి, ప్రభుత్వం స్వేచ్ఛగా వ్యవహరించడానికి అవకాశంకూడా వుండదని ఆనాడు శ్రీ సంజీవరెడ్డివాదించి, తమ ప్రతినిధులకు వచ్చేపోట్లు [illegible] ప్రాజెక్టుల నిర్మాణంలో లాభదాయికమైనవి, నష్టదాయకమైనవి కనిపించినప్పుడు, ఆలోచించవలసినదే— వారిద్వారా అభివృద్ధి జరుగుతున్నదా లేదా అన్న అంశం కాదా? అలాంటి రైతులను భయకంపితులను చేయడం అభివృద్ధి సాధన మార్గంకాగలదా?

హైదరాబాదు [illegible] ఏరాయి రాష్ట్రాల వ్యాపారులను, పారిశ్రామికులను ఇలా భయకంపితులను చేస్తున్నారా?

నాన్—ముల్కీలు అనే నెపంతో సర్వులను కూడా పదేపదే వేసి, తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లోని రోగులను బాధలకు గురిచేయడం అభివృద్ధి సూచన కాగలదా?

మూతపడిన పాటశాలలు, సర్వులకు తగు ఆస్తులు, పదులలేని ఒకజరుభూములు అభివృద్ధి నిరోధకాలు అగలవేనని, శాశ్వతమైన శ్రేయస్కరమైన అభివృద్ధికి మార్గాలుకావు.

ఏ ప్రాంతం అభివృద్ధికైనా కొన్నివైతే రోడ్లు నిర్మాణం, కొన్ని పరిశ్రమల స్థాపన. కొందరికి ఉద్యోగాల్లతో పటాలు. వీటితో పాటు ఉపాధ్యాయులు, డాక్టర్లు, సర్వులు, అనుభవజ్ఞులైన ఉద్యోగులు సాంకేతిక నిపుణులు త్రుంచుకలిగిన దైతుల్లకూడా కావాలి. వీరి అందుబాటుకు తగిన వ్యవస్థ— దీర్ఘమైనదే అవసరం. ఒక పరిశ్రమకంటే ఒక ఉత్తమ ఉపాధ్యాయునివలన, ఒక రోడ్డుకంటె నిపుణుడైన డాక్టరు వలన, ఒక విద్యుత్ పథకం కంటే అనుభవజ్ఞులైన ఉద్యోగివలన ప్రజానీకానికి హెచ్చు మేలు కలుగుతుంది. వీరిని పొందడానికి స్థానికమైన ఏర్పాట్లతోపాటు ఇతరుల సహాయంకూడా పొందకతప్పదు. ఆ కారణాన ఒక దేశం నుంచి మరొక దేశానికి, ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వీరి తరలింపు సత్వరం సక్రమం జరుగుతున్నది. దీనికి సంబంధించిన అంతర్జాతీయ పథకాలు కూడా అమలు జరుగుతున్నాయి.

ఈ దృష్ట్యా చూచినప్పుడు, మంచి ఉపాధ్యాయుని, అనుభవజ్ఞుడైన ఉద్యోగిని, శ్రమించే దైతును, సిబ్బందిని సమకూర్చి పెట్టబడిదారులను పెంచటే సమకూర్చుకొనడంలో ఆంధ్ర.తెలంగాణా వగైరా ప్రాంతీయ దృష్టితో చూడడం అలాంటి పనస్తత్వాన్ని పెంచుకొనడం, అభివృద్ధికి తీరని నిరోధంకాగలదు. ''ఉమ్మడి సంస్కృతికి'' నిలయంగా ప్రసిద్ధిచెందిన హైదరాబాద్ చరిత్రకే విరుద్ధమైన ఈ దోరణి ఇంకా పెంపొందితే, ఎవ్వరికోట్లు ఖర్చుచేసినా, ఎంతగా అభివృద్ధి పథకాలు అమలు జరిపినా తెలంగాణాలో నిజమైన అభివృద్ధి—మానసికమైనది— మానవతకు సంబంధించినది— శూన్యంకాగలదు.

—పరిశీలక.

బ్రహ్మానందరెడ్డి నాయకత్వం

నెల్లూరుజిల్లా ప్రతినిధుల ప్రకటన

(స్వకీయ విలేకరి)

నెల్లూరు, మార్చి 2: "కృష్ణా, గోదావరి నీటిజలాల సమస్యలు, సామరస్య, నాగార్జున సాగర్ మొదలగు చిన్న పెద్ద, ప్రాజెక్టులు, సమస్యలు, పోలవరం, శ్రీశైలం ఎగైరా విద్యుత్ ప్రాజెక్టులు, పరిశ్రమలు ఎగైరా అభివృద్ధి పనులు సాధించడానికి ప్రస్తుతం వున్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం అత్యవసరం'' అని నిర్మలవెంట సభ్యులు శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, శ్రీ వాగంటి రోశయ్య, శాసనసభ్యులు శ్రీయుతులు శ్రీ. నారాయణస్వామి, వేమారెడ్డి వెంకటరెడ్డి, మేహాలిడ్డి రామచంద్రారెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీయుతులు పోట్ల రాజారావు, వీ రాఘవరెడ్డి, వెంకటగిరి కుమార రాజా, శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (ఎం ఎల్.ఎ), ఒల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సేనకూరు గోపాలకృష్ణారెడ్డి, పుంపాలక శాఖ మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు ఒక ప్రకటన చేశారు.

కరీంనగర్ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2: ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదాన్ని ఖండిస్తూ కరీంనగర్‌జిల్లా ప్రజా ప్రతినిధులు సర్వశ్రీ డి. హనుమంతరావు (జిల్లా పరిషత్తు అధ్యక్షులు), సి. ఆనందరావు (సోషలిస్టుపార్టీ నాయకుడు), ఇ. గోపాలరావు (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి), ఎం. అనంతరావు (అడ్వొకేటు), సి. హెచ్. వెంకట్రామారావు (జిల్లా కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి), బి. వెంకటేశ్వర్లు (సిటీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి), ఎస్. రాజేశ్వరరావు (జిగీయాల్ సమితి అధ్యక్షులు), వి. వెంకటేశ్వరరావు (మెట్‌పల్లి సమితి అధ్యక్షులు), ఎ. రాజారెడ్డి (సిరిసిల్ల సమితి అధ్యక్షులు), వై. హనుమంతరావు (వేములవాడ సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు), వి. తిరుపతిరావు (గంగాధర సమితి అధ్యక్షులు, కేంద్ర సహకార బ్యాంకి అధ్యక్షులు), జి.ఆర్. గోపాలరావు (అడ్వొకేట్), గౌరిశెట్టి విశ్వనాథం (వర్తకులు) జె ఆర్. గోపాలరావు (అడ్వొకేట్) ముకుందలాల్ మిశ్రా (అడ్వొకేట్), ఎ.మల్లారెడ్డి (మాజీ—మునిసిపల్ కౌన్సిలర్), ఒక సంయుక్త ప్రకటన చేశారు. తెలంగాణా రక్షణల అమలు కోసం తాము పోరాడగలమని అందుకు ప్రజా సహకారాన్ని అర్థిస్తున్నామని, ప్రత్యేక తెలంగాణా వాదనను ఖండిస్తున్నామని, వీరు తమ ప్రకటనలో వివరించారు.

గ్రామాలలో మంచినీటి సౌకర్యం

కరీంనగర్ జిల్లాలో బహుళ ప్రయత్నం

సుల్తానాబాద్, మార్చి 2: కరీంనగరు జిల్లా [illegible] పట్టణంలో ఇటీవల సహకార సంఘం తమ లాభాలనుంచి 50 వేల రూపాయలు ఖర్చుచేసి బోరింగ్ యంత్రాన్ని భరించి [illegible] పంపుబావి తాలూకా పాలంపల్లి గ్రామములో బావి త్రవ్వడానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాంకొండయ్య ప్రారంభోత్సవం చేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ రమణారావు, జిల్లా అభివృద్ధి మండలి కార్యదర్శి, తదితరులు ఈ ఉత్సవానికి హాజరయినారు.

జిల్లాలో పాత బావులను లోతుచేయడానికి, కొత్త బావులను త్రవ్వడానికి 10 ఎయిర్ కంప్రెషర్స్ పని చేస్తున్న అంశాన్ని కలెక్టరు పేర్కొన్నారు.

మంచినీటి కొరత ఉన్న ప్రాంతాలలో పాత బావులను లోతు చేయడం కొత్త బావుల త్రవ్వకం కార్యక్రమాన్ని అనావృష్టినివారణ సహాయ కార్యక్రమాల కింద ప్రారంభించినట్లు జిల్లా కలెక్టరు చెప్పారు. ఈ కార్యక్రమం కింద నాలుగున్నర లక్షల రూపాయల కేటాయింపు జరగింది అన్నారు.

కృష్ణా డెల్టాలో దాళ్వా సాగు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రకటన

విజయవాడ, మార్చి 2: కృష్ణాజిల్లాలో దాళ్వా సాగుకు నీటి సమస్యలని గురించి కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి.వి. రాఘవరెడ్డి క్రింది ప్రకటనచేశారు:

''25 వ తేదీ పత్రికలో కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ నుండలి వెంకటకృష్ణారావుగారు కృష్ణా డెల్టాలో దాళ్వా వరి సాగు సకుగాను ప్రకటించిన మొత్తము విస్తీర్ణంలో నాలుగవ వంతు మాత్రమే నాట్లు వేయబడినట్లుగా ప్రకటించారు. వారు ఏ ఆధారము మీద పై అంచనా వేసినారో తెలియదు. పైన తెల్పిన అంచనా సరియైనది కాదని ఈ దిగువ వివరములను బట్టి తెలియగలదు.

''ఫిబ్రవరి24వ తేదీవరకు కృష్ణాడెల్టాలో వరి నాట్లు వేసిన విస్తీర్ణము క్రింది విధముగా వుంది.

(అంకెలు ఎకరాలలో)

డెల్టా	దాళ్వాకు నాట్లు వేసిన ప్రకటించిన విస్తీర్ణం	నాట్లు వేసిన విస్తీర్ణము
1. మధ్యడెల్టా	45,700	22,500.
2. తూర్పుడెల్టా	2,71,800	1,58,500
3. పశ్చిమడెల్టా	1,95,000	78,800
మొత్తం.	5,12,500	2,59,800

''పై వివరములను బట్టి ఫిబ్రవరి 24 వ తేదీనాటికి దాదాపు 50 శాతం విస్తీర్ణంలో వరి నాట్లు పూర్తి అయినట్లు తెలియగలదు.

''కృష్ణాబ్యారేజీనుండి 10.2.69 తేదీ నుండి క్రమముగా ఎక్కువ నీరు వదలబడుచున్నది. 10.2.69 తేదీన 6680 క్యూసెక్కుల నీరు వదలబడినది. 25.2.69 తేదీన శ్రీ కృష్ణారావుగారు తెలిపినట్లు 6500 క్యూసెక్కులు కాక 7100 క్యూసెక్కుల నీరు వదలబడినది. శ్రీ కృష్ణారావుగారు కాల్వ చివరలలో నారు పండులు ఎండిపోవుచున్నట్లు తెలిపినారు. ఎక్కడో కాల్వ చివర బాగములో అక్కడక్కడ చెరువు పండులగా ఉన్న కొద్ది పాటి పొలం భూములలో తప్ప మిగిలిన ప్రాంతములలో వారు మళ్ళకు నీరు అందుచున్నట్లు యున్నది. నాగార్జునసాగరు అధికారులు 23.2.69 తేదీనుంచి 500 క్యూసెక్కుల నీరు అదనముగా వదలుటవలన 26.2.69 నుంచి 7790 క్యూసెక్కుల నీరు సరఫరా చేయబడుచున్నది. ఈ ప్రకారం ఇక ముందు కూడ సరఫరా చేయుట సాధ్యపడవచ్చునని ఆశించవచ్చు.

—o.o—

ఒంగోలు వార్తలు

ఒంగోలు, మార్చి 2: శ్రీ డి. కృష్ణంరాజు (అడిషనల్ మున్సిఫు మేజిస్ట్రేటు) కొండేపు వాన్నప్పుడు డి. సుబ్బారావు అను [illegible] వానికి కావుసారా నేరమునకు [illegible] పై వెలువడిన [illegible] (పోయితులు వి. పూర్ణచంద్రరావు [illegible] బిషన్ సబ్‌ఇన్స్పెక్టరు), పి. భీమయ్య (పెట్టిఅధికారు), సిబ్బందితో కొండేపులో దాడిచేసి ముద్దాయిని తరిగెట్టి చేశారు.

ఒంగోలులో మాజీ సైనికుల సంఘము ఏర్పాటు చేశారు. శ్రీయుతులు టి. అంజనేయులు (అధ్యక్షులు), కె. ఎస్. అశీర్వాదము (ఉపాధ్యక్షులు), షేకు బాదర్ మొహిద్దీన్ (కార్యదర్శి), డి. వెంకటేశ్వర్లు (సహాయ కార్యదర్శి), బి. బెంజిమన్ (కోశాధికారి), పి. వెంకయ్య, డి. జాన్, యన్. సిలాల్, యస్. రామయ్య, యం. గౌసుమొహిద్దీన్ (నిర్వాహక వర్గ సభ్యులు) ఎన్నుకోబడినారు.

పి. వి. ఆర్. మున్సిపల్ ఉన్నత పాటశాల విద్యార్థులు పి. వెంకురామయ్య, షేకు మహబూబ్‌భాషా అనువారలు తెలంగాణాలో ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయమును నిరసిస్తూ నాయి. మొదటి రోజు సభకు కోదాడు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె.జితేంద్ర రెడ్డి అధ్యక్షత వహిస్తూ నాటకములద్వారా మారుమూల గ్రామములందు సమాజమునకు సేవ చేస్తున్న శ్రీ కె.ఎల్. నరసింహారావును శ్లాఘించారు. ఆరుబయలు రంగస్థల నిర్మాణమునకు ప్రభుత్వ గ్రాంటు కొరకు కృషి జేయగలనని హామీ ఇచ్చారు. మునగాల సర్పంచ్ శ్రీ వల్లపాటి వెంకట్రామా నరసయ్య ప్రారంభోపన్యాసమిస్తూ, ఆరుబయలు రంగస్థల నిర్మాణమునకుకావలసిన ప్రజాపాలము తాను ఒక్కరే భరించగలనని వాగ్దాన మొనర్చారు

ఈ నాటక పోటీలందు అనేక నాటకసమాజములు పాల్గొనుచున్నవి. అత్యుత్తముగా ఎన్నికైన నాటకములకు బహుమతులు సమితి అధ్యక్షులు, మునగాల సర్పంచ్ హుజూరునగరు తాలూకా భారతీయ జనసంఘం వారు ఇస్తున్నారు.

—:o:—

కాకినాడలో పండిత సదస్సు

కాకినాడ, మార్చి 2 రాష్ట్రంలోని తెలుగు, సంస్కృతం, హిందీ వేదాలు బోధించే పండితుల సదస్సు ఏప్రిల్ ఆఖరు వారంలో కాకినాడలో జరుగుతుంది. ఉపాధ్యాయ పండిత పరిషత్ కార్యకలాపాలను సమీక్షిస్తారు డాక్టర్ కె. రామచంద్రరావు అధ్యక్షులుగా ఆహ్వాన సంఘం ఏర్పాటు అయింది సదస్సు రెండు రోజులు జరుగుతుంది. ఈ సందర్భంలో ''భువన విజయం'' కార్యక్రమం కూడా ఏర్పాటు చేయ సంకల్పించారు. ఒక సావెనీర్‌ను కూడా ప్రచురిస్తారు. సదస్సుకు ఉన్నత పాటశాలల కళాశాలల పండితులు, ప్రాచ్యభాష విద్యా సంస్థల పండితులు హాజరు కావలసిందిగా శ్రీ ఎస్. జానకిరామశాస్త్రి కోరుతున్నారు. ప్రతినిధులకు ఉచిత భోజనవసతి సౌకర్యం ఉంటుంది. వివరాలను ''జానకీజాని'' ఆహ్వాన సంఘం కార్యదర్శి, శ్రీ రాంపార్ కాకినాడ—3 చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చు.

—:o:—

పరకాలలో మంచినీటి పరఫరా

పరకాల, మార్చి 2 మంచినీటి [illegible] పరకాల లో భారతీయ జాతీయ [illegible] ఆధ్వర్యాన 21 వ తేదీన హర్తాల్ జరిగింది. 144 వ సెక్షను అమలులో ఉన్నందువల్ల పూర్తిగేంపులు, సభలు జరుగలేదు. నీటికొరతవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలను వివరిస్తూ, తహసిల్దార్‌కు శాసన సభ్యుడు శ్రీ సి. జంగారెడ్డి నాయకత్వాన వినతిపత్రం సమర్పించారు. మార్చి మూడవ తేదీలోగా పనులు ప్రారంభించి మే మొదటి తేదీనాటికి నీటిసరఫరా జరపకపోతే అందువారి నిరాహారదీక్షలు జరుపగల మన్నారు.

—:o:—

మునగాల పరగణా నాటక పోటీలు

కోదాడ, మార్చి 2: శ్రీ కె.ఎల్ నరసింహారావు అధ్యక్షత గ్రామ వెలుగు నాట్యమండలి రేపాచే ఈ నెల 2వ తేదీనుండి మునగాల పరగణా ద్వితీయ నాటక పోటీలు ప్రదర్శన రేపాల గ్రామంలో ప్రారంభమైనాయి. మొదటి రోజు సభకు కోదాడు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె.జితేంద్ర రెడ్డి అధ్యక్షత వహిస్తూ నాటకములద్వారా మారుమూల గ్రామములందు సమాజమునకు సేవ చేస్తున్న శ్రీ కె.ఎల్. నరసింహారావును శ్లాఘించారు. ఆరుబయలు రంగస్థల నిర్మాణమునకు ప్రభుత్వ గ్రాంటు కొరకు కృషి జేయగలనని హామీ ఇచ్చారు. మునగాల సర్పంచ్ శ్

ఆఖరు క్షణంలో బడ్జెట్ ప్రసంగంలో మార్పులు

వ్యవసాయరంగానికిసౌకర్యాలుకావాలన్న మంత్రివర్గ సభ్యుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 2 : ఈ సంవత్సరం ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగానికి ముందుగా చివరి క్షణాలలో ఆ ప్రసంగంలో మార్పులు చేయడం జరిగింది. భారత పార్లమెంటు చరిత్రలో ఇలా జరగడం మొదటిసారి. ప్రస్తుత లోకసభకు బడ్జెట్‌సమర్పించడానికి ముందుగా జరిగిన మంత్రివర్గం సమావేశములో వ్యక్తపరిచిన కొన్ని అభిప్రాయాలవల్ల ఇలా చేయవలసి వచ్చిందని తెలుస్తున్నది. కొన్ని ఎక్సైజు సుంకాల విధింపు, వ్యవసాయ రంగానికి సంపదపన్ను విస్తరించడం విషయాలపై అది జరిగింది.

1970—71 మదింపు సంవత్సరంనుంచి ప్రస్తుతంగల రేట్ల పనుపరించి పన్ను విధించడం కోసం వ్యవసాయ సంపదను తదితర సంపత్తికి కలపడం జరుగుతుందని ఉపప్రధాని అప్పు ప్రసంగంలో ఉంది.

విద్యుచ్ఛక్తితో పనిచేసే పంపు సెట్లపైన, ఎరువులపై ఎక్సైజు సుంకంలో లెవీ విధించడంపైన కొందరు మంత్రివర్గ సభ్యుల వ్యతిరేకతను తెలిపినట్లు తెలుస్తున్నది. ఉత్పత్తి పెంపుదలకు పారిశ్రామికరంగంలో అన్నిరకాల రాయితీలు కలుగజేస్తున్న ప్రభుత్వం వ్యవసాయదారులకుకూడా రాయితీలు ఇవ్వాలని వారు కోరారు. వారిని తృప్తి పరచడానికి సంపత్తి పన్నునుండి సరియైన వ్యవసాయదారులను ఎలా మినహాయింపు చేయడమా అన్న అంశాన్ని పరిశీలించడానికి శ్రీ మొరార్జీదేశాయి అంగీకరించినట్లు, తెలియవస్తున్నది.

వ్యవసాయానికి సంపద పన్ను విస్తరింపచేయడానికి సంబంధించిన పేద చివర ఆర్థిక మంత్రి ఈ విధంగా చేర్చారు. ఈ వర్షం నుంచి నిజమైన రైతులను ఎలా మినహాయించాలి అన్న అంశం నేను పరిశీలిస్తాను. సకాలంలో ఫైనాన్స్ బిల్లుకు అవసరమైన సవరణ ప్రతిపాదిస్తాను అని చేర్చారు. ఇది ముఖ్యమైన సవరణగా పేర్కొన్నారు.

ఫైనాన్స్ బిల్లు నాలుగవ అధ్యాయంలో 1957 వ సంవత్సరపు సంపద పన్ను చట్టానికి ఒక సవరణ ఏర్పాటు చేశారు. వ్యవసాయ ఆస్తిని చేర్చడానికి ఇది చేశారు.

—:o:—

రంగుఫిలింపై పన్ను పెంపు ప్రతిపాదన

ఆంధ్రఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు కామరాజ్ విమర్శ

విజయవాడ, మార్చి 2: కేంద్రప్రభుత్వ ప్రతిపాదనలను గురించి వ్యాఖ్యానిస్తూ ఆంధ్ర చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ కామరాజ ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. కొంత ఆలస్యంగా పరిశ్రమ దుస్థితిని గుర్తించి రంగుల చిత్రాలపై 12 శాతం సుంకం లేదా ఉపసంహరించడానికి ఆయనపైన పేర్కొన్న సుంకం రేటు లగ్గించడానికి హామీ ఇవ్వడం ముదావహం.

అదే సమయంలో రంగుల ఫిలింపై సుంకం పెంచాలన్న ప్రతిపాదన పరిశ్రమకు తీవ్ర ఆశాభంగం కలిగిస్తున్నది. రంగుచిత్రాల ఉత్పత్తి భారమైన విషయం. వీటి పట్ల ప్రజల అభిరుచి విపరీతంగా పెరుగుతున్నది. కాగా ప్రస్తుతం రంగు ఫిలిం దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. దీనికి ఇంకా ఎక్సైజుసుంకం పెంచితే అది ఉత్పత్తి ఖర్చును అధికం చేస్తుంది. రంగు ఫిలింలపై ఆదనపు ఎక్సైజుసుంకం విధించడం వల్ల రంగు చిత్రాల నిర్మాణాన్ని నిరుత్సాహపరిచడమే అవుతుంది.

"ఇనీషియేటర్లు, సాంకేతిక నిపుణులపై విధించే ఆదాయం పన్ను ఇతర పన్నులు కూడా చాలా అసమంజసంగా వున్నవి. కళాకారుల స్వల్పాదాయ కాలం దృష్ట్యా ఈ రేట్లు సవరణ సముచితం. ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించక పోవటం దురదృష్టకరం.

సెట్రోలు పంటి వాటిపై సుంకం పెంపుదల పెట్రోలియం ఫీచర్లపై విధించినంటి వాటివల్ల పరిశ్రమ నిర్వహణ ఖర్చులు పెరుగుతాయి. 10 వేల – 20 వేల రూపాయల మధ్య ఆదాయం వచ్చే వారిపై ఆదాయంపన్ను పెంపుదల మధ్యతరగతి ప్రజలకు దెబ్బ కలిగిస్తుంది. మొత్తం మీద ఒకటి రెండు అంశాలపై కొంత మినహాయింపులు లేవ్ పరిశ్రమకు సంబంధించిన పెక్కు ముఖ్యాంశాలను సక్రమంగా పరిశీలించడం జరగకపోవడం శోచనీయం.

—:o:—

అహారధాన్యాల కొనుగోలుకు రు. 408 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 2: ఈ యేడాదిలో భారతప్రభుత్వం అహారధాన్యాల కొనుగోలు నిమిత్తం మొత్తం రు. 408.42 కోట్ల ఖర్చు చేయగలదని అంచనా వేయబడింది.

దిగుమతి ధాన్యాల కోసం చెల్లించవలసిన రు. 125 కోట్లు పై మొత్తంలో కూడి వుంటుంది.

1969 ఏప్రిల్ నుంచి అహార ధాన్యాల దిగుమతి, దేశంలో ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ వ్యవహారాలను సుపీ కార్పొరేషన్ ప్రభుత్వ ఖాతాలో 1969- 70 సంవత్సరానికి అహార ధాన్యాల కొనుగోలులు కేటాయింపు జరగలేదని నిన్న లోకసభకు సమర్పించబడిన బడ్జెట్‌లో వెల్లడైంది.

బీహార్ మంత్రివర్గం ఏర్పాటు సమస్య

పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి ఆహ్వానం

పాట్నా, మార్చి 2: మంత్రివర్గం నిర్మాణం విషయమై చర్చలు జరుపడానికి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు సంబంధించిన పార్టీల నాయకులను బీహార్ ముఖ్యమంత్రి శ్రీ హరిహర్‌సింగ్ ఆహ్వానించారు. చర్చలు నేటి ఉదయం 11 గంటలకు జరుగుతాయి.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని వివిధవర్గాల వారితో అనేక వర్యాయాలు అయిన సంప్రతింపులు జరిపారు. వారంలోగా తమ మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వస్తున్నారన్నారు.

వలుసురు బి. కె. డి. సభ్యులు మద్దతును ఉపసంహరించుకున్న అంశం తమకు తెలుసు అన్నారు.

కేంద్ర నాయకులతో చర్చలు జరిపి అయిన నిన్నఖాట్మండుకువచ్చారు. మంత్రివర్గ ఏర్పాటులో తమకు పూర్తి స్వేచ్ఛ యివ్వాలని చెప్పారు.

సమైక్యతకు కృషి

ఉస్మానియా విద్యార్థి సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2: ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం సర్వ ప్రతినిధి మండలివారు అధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకట్రావుపడ్డి అధ్యక్షతన నిన్న సాయంత్రం యిక్కడ సమావేశమైనారు. తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రప్రతిపత్తి ఏర్పాటు కావాలన్న కోర్కె సాధించు కోవడానికి తమ సంఘం పేరును వినియోగించుకొనడాన్ని గర్హించారు.

తెలంగాణా సిబ్బంది న్యాయమైన హక్కులను కోర్కెలను పూర్తిగా వెంటేస్తుగలిగేందుకు రక్షణలను ఆమల జరిగేట్టు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఏమైక్యతనుపరికక్షించిరాష్ట్రాభ్యుదయం కోసం కృషి చేయవలసిందిగా విద్యార్థులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దర్బారీలాల్ శర్మ మరణం

ఉత్తరప్రదేశ్ విధాన్ పరిషత్తు అధ్యక్షుడు

లక్నో, మార్చి 2 : ఉత్తరప్రదేశ్ విధాన్ పరిషత్తు అధ్యక్షుడు శ్రీ దర్బారీలాల్‌శర్మ నుండి జబ్బు వచ్చి నిన్న మధ్యాహ్నం బరేలీ పూర్ ఆస్పత్రిలో మరణించారు.

ఆయనను ఉదయం ఆస్పత్రిలో చేర్చారు. శ్రీ శర్మ వయస్సు 61 సంవత్సరాలు. 1966 నుంచి ఆయన విధాన్ పరిషత్ అధ్యక్షుడుగా ఉన్నారు.

రాజధాని ఎక్స్‌ప్రెస్

ఢిల్లీనుంచి ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 2 : రైల్వే రక్షక దళంవారు బ్యాండు వాద్యం వాయిస్తుండగా వేరాది ప్రజలు హర్షధ్వానాలు చేస్తుండగా న్యూఢిల్లీ రైలుస్టేషన్‌నుంచి రాజధాని ఎక్స్‌ప్రెస్ నిన్న సాయంత్రం కలకత్తాకు బయలుదేరింది.

రైల్వేమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ ఈ రైలు ప్రయాణానికి ప్రారంభోత్సవం కావించారు. మరి అనేక రైలుబండ్లు ఇలాంటివి రావున్నవని అన్నారు. ఈ రైలు బండి వారానికి2సార్లు ప్రయాణం చేస్తుంది. కలకత్తాకు 17 గంటలలో చేరుతుంది.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, మార్చి 2 : శ్రీ కె.వి. మధుసూదనరావుసుకడపజిల్లాలో రెండవతరగతి మేజిస్ట్రేటుగా నియమించారు. చిత్తూరుజిల్లా శ్రీ ఎస్.ఎ.ఎస్. శాస్త్రిని 3వ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు. శ్రీ బి. రామారావును మెదకుజిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు. పశ్చిమ గోదావరిజిల్లాలో శ్రీ బి.వి. సూర్యనారాయణమూర్తిని రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

కృష్ణా జిల్లాలో శ్రీ జె. కృష్ణమూర్తిని మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

నల్గొండ జిల్లాలో ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న శ్రీ పి. వెంకటరెడ్డి గోవర్‌ను ఫిబ్రవరి 14వ తేదీ నుండి తరిగి మూడవ సంపత్తరాలపాటు అదే పదవిలో నియమించారు.

కార్మిక వ్యవహారాల డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. ఎ. ఎం. ముస్తఫా కార్మిక సంఘాల ఎదపు రిజిస్ట్రార్‌గా నియమించారు.

నెల్లూరు డిప్యూటీ కలెక్టరు శ్రీ భూషణరావును తాత్కాలికంగా సెలెక్షన్ గ్రేడు ఉద్యోగాధికారి యిచ్చి శ్రీకాకుళం కలెక్టరు పి. ఎ. గా నియమించారు. ఆ పదవిలో ఉన్న శ్రీ ఎస్. ఆర్. నాయుడును కమ్మార్షియల్ కలెక్టరు పి. ఎ. గా నియమించారు. ఆ పదవిలో ఉన్న శ్రీ కొజాడిరావును పశ్చిమ గోదావరి కలెక్టరు పి. ఎగా నియమించారు. ఆ పదవిలో వున్న శ్రీ గోపాలం ఉద్యోగ విరమణ చేశారు.

డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎం. ఎ. జాకోబ్‌ను రెవిన్యూ బోర్డు సభ్యుడు కార్యదర్శిగా నియమించారు.

జగిత్యాలలో ఉన్న రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ జార్జి కెమ్యూలీ సెలెక్షన్ గ్రేడు డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగాధికృతి యిచ్చి కమీషనర్ కలెక్టరు పి. ఎ. గా నియమించారు.

ఈ దిగువస్థపాలకు అసిస్టెంటులను భూసార పరిరక్షణ అసిస్టెంటు అధికారులుగా నియమించారు.

శ్రీ ఎం. అమ్ముమ్మదులు వ్యవసాయ విస్తరణాధికారి పర్చన్నపేట, శ్రీ సి. కృష్ణమూర్తి భూసార పరిరక్షణ అసిస్టెంటు ఖమ్మం, శ్రీ వి. విజ్రాజ అనకాపల్లి, శ్రీ ఎలీ. శ్రీరామిరెడ్డి బాలాపుత్, శ్రీ బి. షాన్. రావారావు హిందూపురం.

ఈ దిగువ పేర్కొన్న వ్యవసాయ అసిస్టెంటులను తాత్కాలికంగా జిల్లా వ్యవసాయ అధికారులుగా నియమించారు. శ్రీ కపిలులల్లా, హైదరాబాద్, శ్రీ కె. సుబ్బారావు, ప్రత్తిపాడు, శ్రీ సి. వేదాంతం హైదరాబాద్, శ్రీ జి. రామకోటేశ్వరరావు పెనుమంట్ర, శ్రీ ఎం. నాంచారయ్య, శ్రీ ఎం. డి. ఆజీజుల్ రహమాన్ అదిలాబాద్, శ్రీ బొరాప్రసాద్, శ్రీ ఎస్. వి. శివశాస్త్రి సల్గొండ, శ్రీ సి. కె. ఆస్థానా, శ్రీ వి.సుబ్బారావు ఖమ్మం, శ్రీ ఎం. ఎస్. భార్గవ మహబూబ్‌నగర్, శ్రీ హమీదుద్దీన్ వరంగల్, శ్రీ ఎ. ఎం. జైనులాబుద్దీన్.

రెవరెండ్ డాక్టర్ ఇగ్నేషియస్ ముమ్మడి

గుంటూరులో రజతోత్సవం

గుంటూరు, మార్చి1 : గుంటూరు బిషప్ రెవరెండ్ డాక్టర్ ఇగ్నేషియస్ ముమ్మడి పదవ రజతోత్సవం నాలుగవ తేదీన ఇక్కడ జరుగుతుంది.

డాక్టర్ ఇగ్నేషియస్ ముమ్మడి కాథలికు మతగురువు.

కడపజిల్లాలోని గ్రామంలో 1899 మార్చి 11వ జన్మించారు. తిరుచునాపల్లి కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి కావించారు.

అనేక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పడడానికి ఆయన కారకులు.

విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల, గుంటూరు లయోలా పబ్లికు పాఠశాల ఏర్పాటుకు ఆయన కృషి కారణం.

సూయజ్ కాలువవెంట తాబ్పులు

కైరో, మార్చి 2:సూయజ్‌కాలువ వెంట కాల్పులు జరిగాయని ఈజిప్టు సైనిక అధికారి పేర్కొన్నారు. గతరాత్రి యీ కాల్పులు జరిగాయి.

విద్యార్థుల సమ్మె విరమణ

విశాఖపట్నంలో తరగతులకు హాజరు

విశాఖపట్నం, మార్చి 2 : సమ్మెను విరమించాలని ఫిబ్రవరి 24 రాత్రి సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయించినందున ఆంధ్ర శిక్షణవిద్యాలయ ఇంజనీరింగ్ అర్బన్, సైన్సు కళాశాలల విద్యార్థులు నిన్నటినుంచి తరగతులకు హాజరవుతున్నారు. (స్వ. వి.)

కాకినాడ

కాకినాడ, మార్చి 1: రంగరాయ వైద్య కళాశాల లంబ్రథ పరిశోధనశాల, బాలికల పరిశోధనశాల, పురుషుల ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేడు సమ్మెను విరమించి తరగతులకు హాజరయినారు.

ఇంజనీరింగ్ కళాశాల పరిశ్రమకు శిక్షణా సంస్థ, పి. ఆర్. ప్రభుత్వ కళాశాల, హైయ్యర్ సెకండరీ పాఠశాల, మెక్కారిస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం నుంచి సమ్మె విరమించడానికి నిర్ణయించారు.

లంచెలవారి నిరాహారదీక్షలు విరమించారు. గత సోమవారంనుంచి మహిళా కళాశాల, దారి కొన్నత పాఠశాల, ఓడియల్ చిల్డ్రన్ పాఠశాలలవారు తరగతులకు హాజరవుతున్నారు.

రంగరాయమెడికల్‌కాలేజి విద్యార్థి యూనియన్ వారు సమావేశమై సమ్మె నిలుపుదల చేయుటకు నిర్ణయించారు. మెడికల్ కాలేజి జనరల్ కార్యదర్శి శ్రీ సిహెచ్. జి. వి. ప్రసాదు, శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థులు తీసుకొనిన కారణాలను బలపరచ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పి. ఆర్. కళాశాల విద్యార్థి సంఘం ప్రసిడెంటు పి. సంతోషి రమణారావు, కార్యదర్శి శ్రీ బి. వి. శేషగిరిరావు తాత్కాలికంగా సమ్మెను విరమించడం అయినదని తమ కళాశాల విద్యార్థులు అందరు 3వ తేదీనుండి కళాశాలలకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 3తేదీ నుంచి విద్యార్థులు కళాశాలలకు వెళ్ళుటకు నిర్ణయించడం అయినదని కాపు తోటి సోదరులందరు ఆ రోజు నుండి ఇంజనీరింగ్ కళాశాలకు హాజరు కావలసిందని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎస్. వి. నాయుడు జి.వి. రమణారావులార్లు ఒక ప్రకటన చేస్తూ ఈనెల 3వ తేదీ నుంచి ఇన్స్టిట్యూట్‌కు వెళ్ళుటానికి నిర్ణయించుకున్నామని చెప్పారు.

ఈ రోజున స్థానిక రంగరాయ వైద్య కళాశాల, బాలికల పరిశోధనశాలకు మామూలుగానే చేసినవి. అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరైరి. ఆంధ్రపరిశోధనశాలకు విద్యార్థులు నిన్నటి రోజు ప్రకటించినప్రకారంగా యీ రోజున పరిశోధనశాలకు విద్యార్థులు హాజరైరి. కాని వి. ప్రసాద్ అను పరిశోధనశాలకు విద్యార్థి వచ్చి పోవడం వలన యీ రోజు క్లాసులను రద్దు చేసిరి. సమ్మెలో ఉన్న యితర పాఠశాలల విద్యార్థులు ఈ నెల 6వ తేదీ నుండి పాఠశాలలకు హాజరగుదురు.

(స్వ. వి.)

విద్యార్థులసమ్మె విరమణకు ఉపాధ్యాయుల కృషి

అందరు, మార్చి 2: స్థానిక సెకండరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఇక్కడి లేడీఆఫ్‌సాంప్రికు పాఠశాలలో జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, విద్యార్థులకు, సంరక్షకులకు సర్దిచెప్పి సమ్మె విరమింప జేసేందుకు ప్రధానోపాధ్యాయులంతా తమ సహచర ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేయవలసినదిగా శ్రీ వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.

జిల్లా అంతటా ఈ విధానం అనుసరించేందుకు పాఠశాలల ఇన్‌స్పెక్టర్లను పర్యటనకు డి. ఇ.ఒ. పంపడం జరిగింది. (స్వ. వి.)

—:o:—

బొతిలి గ్రామంలో గిరిజనుల దాడి

ధాన్యం, ఆస్తి దోపిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : ఎల్విన్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని బొతిలి గ్రామంలో కొద్రకబుద్ధి అనే గిరిజనుడు ఇంటిపై ఫిబ్రవరి 27వ తేదీన రాత్రి రెండువందల మంది గిరిజనులు దాడి చేసి రూ. 1500 ల విలువచేసే తిండిగింజలు, పాత్రలు, డబ్బు దోచుకుపోయారని నేడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

వారిపీద పోలీసులకు ఫిర్యాదు చేసినాడనే పగ వలన ఇది జరిగిందని తెలుస్తున్నది.

—:o:—

అగ్నిప్రమాదం

దేవాదేవిపురం, మార్చి 2 : సోంపేట తాలూకాలోని దేవాదేవిపురం గ్రామంలో 11 ఇళ్ల అగ్నిప్రమాదం సంభవించి 60 ఇళ్లు కాలిపోయాయి. ఈ ప్రమాదం రాత్రివేళ సంభవించింది. దీనివల్ల రు. 50 వేలు ఆస్తి నష్టమైందని అంచనా.

ఉభయజర్మనీలతో దౌత్య సంబంధాలు

యూరప్ దేశాలకు రుమేనియా కమ్యూనిస్టు నాయకుని సూచన

బుకారెస్ట్, మార్చి 2 : తూర్పు, పశ్చిమ జర్మనీలను రెండింటిని అన్నిరాజ్యాలు గుర్తించాలని రుమేనియా అధ్యక్షుడు శ్రీ సిసెస్కూ సూచిస్తూ, ఆ రెండు దేశాలతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలని యూరప్ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

బాల్కన్ ప్రాంతంలో శాంతిమండలాన్ని ఏర్పాటు చేయాలని రుమేనియా అధ్యక్షుడు కమ్యూనిస్టుపార్టీ అధిపతి అయిన నికోలాయ్ సిసెస్కూ నిన్న సూచించారు.

ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం సందర్భంగా శ్రీ సిసెస్కూ ఒక సభలో ప్రసంగిస్తూ బాల్కన్ ప్రాంతప్రజలు పరస్పరం సహకరించుకుని యీ ప్రాంతాన్ని శాంతిమండలంగా మార్చివేసే సమయం ఆసన్నమైనదని అని ఆయన అన్నారు.

యూరప్‌లో నిష్పాక్షిక మండలం ఏర్పాటు గూడా జరగాలని శ్రీ సిసెస్కూ సూచించారు.

యూరప్‌దేశాల రాజకీయ సిద్ధాంతాలతో సంబంధం లేకుండా తాము అందరితో స్నేహం నెలకొల్పగలమని శ్రీ సిసెస్కూ పేర్కొంటూ, రెండు జర్మనీలను అన్నిదేశాలు గుర్తించాలని గూడా రుమేనియా అధ్యక్షుడు అన్నారు.

—:o:—

మంగళగిరిలో బ్రహ్మోత్సవాలు

మంగళగిరి, మార్చి 2 : మంగళగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవములు మార్చి 5 వరకు జరుగుతాయి. మార్చి మొదటి తేదీ శనివారం గజవుత్సవము, 2వ పాన్పువాహనోత్సవము, 3 సోమవారం కళ్యాణోత్సవము, 4 వ తేదీ ఉదయం బంగారు గరుడోత్సవము, సాయంత్రం రథోత్సవము జరుగుతాయి. ఈ రోజులలో పాటకచేరీ, భరతనాట్యము, ఉపన్యాసములు, హరికథలు ఉంటాయి. 3 వ తేదీన విశ్వహిందూ పరిషత్ వారి ఉపన్యాసములు ఏర్పాటు చేశారు. కీ. శే. కైవారం బాలాంజనేయుల సత్రములో యాత్రికులకు అన్నదానం జరుగుతుంది.

ఇప్పుడు రు. 5/- పంపున వాయిదాలపై మీ యింటి వద్దనే పొందండి!
STANDARD 70
ట్రాన్‌సిస్టర్ ఆల్ వేవ్స్ 3 బ్యాండ్స్, 8 ట్రాన్సిస్టర్స్, డబుల్‌స్పీకర్ గలది. వేడేఇండ్లీషులో వ్రాయండి.
U. S. TRADERS
P. B No. 1480, Delhi.

కాళహస్తి డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టు
O.S. నం. 141/1968

వాది : సిద్దా సరసింహా రెడ్డి.
ప్రతివాదులు: 1. బొజ్జా వీరాస్వామి, 2. వల్లేపల్లి లక్ష్మీదేవమ్మ (వుర్ఫ్) పెద్దమ్మి, 3. బొజ్జా సుబ్రహ్మణ్యం.
మూడవ ప్రతివాదికి దావా సమన్లు

పైదావాను, వాది తరపున బొజ్జా వీరాస్వామి మరియు బొజ్జా గురవయ్య తేది 25—12—1959 న వ్రాయించి ఇవ్వవలసిన రు. 1000 ప్రామిసరీనోటు మీద రావలసిన రు. 1467-55 రాబట్టుకొనుటకై, వాది దాఖలు చేసియున్నారనియు, కోర్టుకు 1 మరియు 2 ప్రతివాదులు హాజరైరిగాని 3వ ప్రతివాది కోర్టు సమన్లు అందుకొనక ఎప్పుకొనుచున్నారనియు, అందువలన పైన 3వ ప్రతివాది కోర్టుకు వాది క్లెయిమునకు తగిన జవాబు ఇచ్చుటకై స్వయముగా లేక అడ్వకేటుద్వారా 7—3—69 తేది ఉదయం 11 గంటలకు హాజరు కావలెనియు, అట్లు చేయనిచో, దావా ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడునని యు ఈ ప్రకటనద్వారా నోటీసు ఇవ్వడమైనది.

టి. మోహన రంగం,
వాది తరపు అడ్వకేటు.

హామీపైన ఖర్చుతో సుఖమైన క్షౌరమునకు,
అనుకూలమైనది
BHARAT
RAZOR BLADE
భారత్
రేజర్ బ్లేడ్లనే వాడండి
మా యితర ఉత్పత్తులు:
భారత్ సేఫ్‌టి రేజర్లు * భారత్ కప్‌సోపులు * భారత్ షేవింగ్ బ్రష్‌లు.

బ్రూక్ బాండ్
బ్రూ
ఇన్‌స్టెంట్
కాఫీ చికరీ మిక్స్చరు
ఇది క్షణంలో అయేది!
సమయం మిగిలిస్తుంది!
డబ్బు అదా చేస్తుంది!
ఇదిగో ఇక్కడ ఉంది! బ్రూ-బ్రూక్ బాండ్ వారినుండి యిది క్రొత్త క్షణంలో అయే కాఫీ చికరి మిక్స్చరు.
బ్రూ తయారు చేయుట చాలా సులభం! బ్రూ క్షణంలో తయారవుతుంది! ఒక కప్పులో అర టెంపాడు పేసి వేడినీళ్ళు పొయ్యండి. రుచికై పాలు పంచదార కలపండి. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!
జ్ఞాపకం ఉంచుకోండి. హడావిడి గాని, గొడవగాని, పడపోయటంలో సమయ నష్టం గాని బ్రూ తో లేదు.
అదీగాక మీ రుచికి తగినట్లుగా. కప్పుకి కొంత హెచ్చుగాని తక్కువగాని కలిపి తగు రీతిగా చేసుకోవచ్చును.
బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే జాగ్రత్తగా కలుప బడినది.
బ్రూక్ బాండ్ వారిచే ఎంతో శ్రద్ధతో చేయ బడినది.
Brooke Bond BRU INSTANT COFFEE CHICORY BLEND
THIS WAY UNSCREW
ఆకర్షణీయమైన గ్లాస్ జాడీలలో బ్రూ నీరై వచ్చు చున్నది.

19.52 కోట్ల లోటుతో 69-70 తమిళనాడు బడ్జెట్

మద్రాసు,మార్చి 2: తమిళనాడు అసెంబ్లీలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ కె. ఎ. మదియళగన్ మొత్తం పై రు. 19.52 కోట్ల లోటు బడ్జెటును సమర్పించారు.

లోటు భర్తీ చేసేందుకు ఆర్థిక మంత్రి కొత్త పన్నులేవీ ప్రతిపాదించలేదు.

వచ్చే జులైలో అయిదవ ఆర్థిక సంఘం చేసే తుది సిఫార్సులో యీ లోటు పూర్తిగా భర్తీ చేయటానికి వీలయిన మొత్తం కేంద్రం రాష్ట్రానికి సహాయం చేసేటట్లు ప్రతిపాదనలు జరగాలని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికకు వనరులు సమీకరించుకొనుటకు కొన్ని ప్రయత్నాలు అవసరమని యిందుకోసం ఆవసరమైన సమయంలో ప్రభుత్వం తగు ప్రతిపాదనల సభకు సమర్పించగలదని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

అదనపు వనరులలో కొంతభాగం గ్రామీణ ప్రాంతాల్లో డిబెంచర్ల ద్వారా సేకరించవచ్చునని ఆశా భావం ప్రకటించి యిట్టి డిబెంచర్ల ద్వారా ఎంతవరకు వనరుల సమీకరణ జరుగుతుందో ఆ మేరకు అదనపు పన్నుల విధింపు తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర బడ్జెటులో క్రమశిక్షితతరభాతా క్రింద ఏర్పడే లోటు భర్తీ చేయటంకేంద్ర వనరుల పై మొదటి ఛార్జీ కావాలని ఆయన పేర్కొన్నారు.

రాజడి పన్ను తదితర పన్నులలో రాష్ట్రానకు హెచ్చు వాటా రావాలని తమిళనాడు ప్రభుత్వం అయిదవ ఆర్థిక సంఘానికి సూచించిందనీ, యీ సూచనలను ఆర్థిక సంఘం సానుభూతితో పరిశీలించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించవలసిన బుణాలకు వాయిదాలు ఎక్కువ చేసే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని ఆయన జరిగినప్పుడు తమిళనాడుకు ఆదనపు వనరులు రాగలవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

రాష్ట్ర రంగంలో ప్రధాన పరిశ్రమలను సెంకొల్పడంలో సమగ్ర రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ సమర్థవంతమైన పాత్ర వహించేదిగా కొనసాగుతుందని ఆయన అన్నారు.

జవుళి సిల్కులు విషయంలోను, మరుగు చేయబడిన సిల్కులను తరిగి తెరిచే విషయం గురించి ప్రస్తావించి రాష్ట్ర జవుళి పరిశ్రమ విషయాలు కార్పొరేషన్‌కు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందనీ యీ కార్పొరేషను ప్రస్తుతం రంగంనుంచి స్వాధీనం చేసుకోబడిన జవుళి సిల్కుల నిర్వహణ ఆధునికీకరణ విషయాలను చూడగలదని శ్రీ మదియళగన్ తెలియజేశారు.

తెక్కలి తాలూకాలో 10 మంది నక్సలైట్‌ల అరెస్టు

విజయనగరం, మార్చి 2 : మావో సిద్ధాంతాలను అనుసరించి నేరాలు చేయాలనే పథకాలు కల్గి వున్నందుకు శ్రీకాకుళంజిల్లాలోని తెక్కలి తాలూకా, వామదేవపురం గ్రామంలో ఫిబ్రవరి 26 వ తేదీన 10 మంది నక్సలైట్ కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాలలో ఉగ్రవాద కమ్యూనిస్టు కార్యకలాపాలను నిరోధించేందుకు యీ అరెస్టులు జరిగినవని పోలీసు అధికారులు తెలియచేశారు.

ఉగ్రవాద కమ్యూనిస్టుల కార్యకలాపాల తాజా పరిణామాలను పరిశీలించి, వారి అక్రమ చర్యలను, దుర్నడవడికలను అరికట్టటకు అత్యవసర చర్యలు తీసుకొనేందుకుగాను పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతంలో పోలీసు ఉన్నతాధికారులు ముగ్గురు పర్యటన జరపగలరని పోలీసు యీ రింగుటుండెంటు శ్రీ కె. వి. శ్రీ రామమూర్తి "ఆంధ్రపత్రిక" విలేకరికి తెలియజేశారు.

ఈ పర్యటన జరిపే పోలీసు అధికారులు సిఐడి నేర దర్యాప్తు విభాగం జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎ. కె. దవే, డిప్యూటీ డైరెక్టరు శ్రీ రవీంద్రన్, తూర్పు రేంజ్ డిప్టీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ అని ఆయన తెలియజేశారు. (స్వ. వి.)

దర్బారీలాల్ శర్మ మృతికి ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 2 : శ్రీ దర్బారీలాల్ శర్మ మృతికి సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి వర్తమానం పంపింది.

దులీప్ ట్రోఫీ క్రికెట్:

251 పరుగులకు సౌత్‌జోన్ ఆలౌట్

హైదరాబాద్, మార్చి 2: ఇక్కడ దక్షిణ మండలం, పశ్చిమమండలం మధ్య జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్స్‌లో నేడు మూడవ రోజున టీ వేళకు దక్షిణ మండలం జట్టు తన మొదటి 251 పరుగులకు ఆలౌట్ అయింది. నిన్న ఆట ముగిసేవేళకు 3 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసిన దక్షిణమండలం జట్టు నేడు ఆట ప్రారంభిన 45 నిమిషాలకే సయ్యద్ నవాబ్ అవుట్ కావడంతో తీవ్ర ప్రతీఘాతాన్ని ఎదుర్కొన్నది.

నేటి ఉదయం పశ్చిమ మండలంలోనిపాయ్, ఉదయ్‌జోషీలు బవులింగ్ ప్రారంభించారు. గంట దాకా వీరి బవులింగ్‌ను జట్టు కేప్టెన్ బోర్డె మార్చలేదు. సాయ్ 7 వ వోవర్‌లో బవుల్ చేసినంతసేపటికే 'బాట్ ఎడి 'కి తగిలి పాల్కార్‌కు క్యాచ్ లభించింది. గంటసేపు జరిగిన ఆటలోను 31 పరుగులు మాత్రమే దక్షిణ మండలానికి లభించాయి.

డేవిస్ కప్‌లో మలేసియాపై భారత్ గెలుపు

కౌలాలం పూర్, మార్చి 2: ఇక్కడ భారత్, మలేసియాల మధ్య జరుగుతున్న డేవిస్‌కప్ తూర్పు మండలం పోటీలో భారత ఆటగాండ్రు గౌరవ్‌మిశ్రా, ఆనంద అమృతరాజులు మలేసియాకు చెందిన బిల్లీయూన్, మోహన్‌టామ్‌ల పై 6—4,6—3, 6—4 స్కోరుతో డబుల్స్ పోటీలో గెలుపొందారు.

నిన్న రెండు సింగిల్స్ పోటీలు కూడా భారత్ గెలుచుకున్నది. దీనితో వచ్చే రౌండులో సింహళంతో పోటీచేసే అర్హతను భారత్ సంపాదించింది.

ఢాకా క్రికెట్

ఢాకా, మార్చి 2: ఇక్కడ ఇంగ్లండ్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ పోటీలో నేడు మూడవ రోజు లంచ్ వేళకు ఇంగ్లండ్ జట్టు 8 వికెట్ల నష్టానికి 205 పరుగులుచేసింది. పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 246 పరుగులు చేసింది.

రెండు సింగిల్స్ పోటీలలో మలేసియాపై భారత్ గెలుపు

కౌలాలం పూర్, మార్చి 2: ఇక్కడ భారత్, మలేసియాల మధ్య జరుగుతున్న తూర్పు మండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో నిన్న మొదటి రవుండ్‌లో భారత్, మలేసియాపై 2—0 స్కోరు అధికంగా సంపాదించింది. రెండు సింగిల్స్ పోటీలు కూడా 90 నిమిషాలలో భారత్ గెలుపొందినది.

గౌరవ్ మిశ్రా మలేసియా ప్రముఖుడు గాదు ఎస్. ఎ. అజ్మాన్‌ను 6—1, 6—1, 6—1 స్కోరుతో 45 నిమిషాలలో వోడించాడు. రామనాథన్‌కృష్ణన్ బిల్లీయూన్‌ను 6—2, 6—3, 6—1 స్కోరుతో తేలిగా గెలుపొందాడు.

మిశ్రా— అజ్మాన్‌ల మధ్య పోటీకి ప్రేక్షకుల కొంత సేపు అంతరాయం కలిగింది.

కె. బి. ఎన్. కాలేజీ క్రీడోత్సవాలు

విజయవాడ, మార్చి 2: స్థానిక కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడోత్సవాలలో సీనియర్స్ ఛాంపియన్‌గా టి. వి. కృష్ణారావు, జూనియర్స్ ఛాంపియన్‌గా బి. మధుసూదనరావు, బాలికల ఛాంపియన్‌గా కుమారి కె. సావిత్రి ఎన్నికైనారు. కళాశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 27 వ తేదీ సాయంత్రం జరిగిన ఆటల పోటీలో దాదాపు వందమంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడోత్సవం ప్రారంభంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పి. సీతారామయ్య స్వాగతం పలికారు. ప్రధాన నిర్వహణ అధికారిగా లెక్చరర్ పి. నెంగళరావు వ్యవహరించారు. ప్రధాన అతిథిగా ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. సుందరం హాజరైనారు.

నూజివీడు బాస్కెట్‌బాల్ సంఘ కార్యవర్గం

నూజివీడు, మార్చి 2: నిన్న ఇక్కడ శ్రీ విద్యుత్‌కుమార్ అప్పారావు అధ్యక్షతనజరిగిన నూజివీడు బాస్కెట్‌బాల్ సంఘసమావేశంలో ఈ క్రిందివారు కార్యవర్గంగా ఎన్నికైనారు. అధ్యక్షులు: శ్రీ ఎం. ఆర్. అప్పారావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు విద్యుత్‌కుమార్‌అప్పారావు, మాధవాచార్యులు, ఆర్. సత్యనారాయణ, ఎస్. ఇ. ఎస్. రామారావు, కార్యదర్శులు: శ్రీయుతులు ఎం.వి. ఎస్. వి. అప్పారావు, కొండ్రలాపు. పి. బాలకృష్ణ, ఎం. వి. జి. అప్పారావు, డాక్టర్ పి. సుబ్రహ్మణ్యరావు, డాక్టర్ పర్మ. కోశాధికారి శ్రీ ఎం. ఎస్. అప్పారావు. సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు సయ్యద్ అయూబ్‌అలీషా, ఎస్. సత్యనారాయణ, ఎస్. సత్యనారాయణరావు, కోశాధికారి: శ్రీ టి. కొండలరావు.

విజయనగరం టెన్నిస్ పోటీలు

విజయనగరం, మార్చి 2: ఇక్కడ సిటీ క్లబ్‌లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ పోటీలో లేడీస్ సింగిల్స్ ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన శ్రీమతి ఫైన్ గెలుపొందారు. శ్రీమతి ఫైన్ శ్రీమతి ఎం. రామలక్ష్మి (బాపట్ల)ని 6—1, 6—1, స్కోరుతో వోడించారు.

పురుషుల సింగిల్స్ టెన్నిస్ ఫైనల్స్‌లో కైదిన్ ముఖర్జీ, జి. కృష్ణమధ్య పోటీ ఆసక్తికరంగా సాగింది. ముఖర్జీ 6—4, 2—6, 6—3, స్కోరుతో గెలుపొందాడు.

నిన్న జరిగిన మరి కొన్ని పోటీల ఫలితాలు ఇవి: ప్రేమ్‌జిత్ లాల్, డేనియల్‌మొరేయు (ఫ్రాన్స్)లను 6—4, 2—6, 6—4 స్కోరుతో వోడించాడు. బైదిప్‌ముఖర్జీ, ఎస్. ఎస్. మిశ్రాను 6—0, 6—2, స్కోరుతో వోడించాడు. మహిళల సెమీఫైనల్స్‌లో ప్రేమ్‌జిత్‌లాల్ హీరాలాల్‌దాస్‌ను 6—0, 6—2 స్కోరుతో వోడించాడు. పురుషుల డబుల్స్‌లో డేనియల్ మొరేయు, బలరాంలు ఇషాకు, పలాదన్‌లను 6—4, 6—4 స్కోరుతో వోడించారు. జూనియర్ సింగిల్స్ సెమీఫైనల్స్‌లో ప్రదీప్ సింగ్, వంకటపరంజపేను 8—6, 6—1 స్కోరుతోను, తరాలి, లక్ష్మీ నారాయణను 6—2, 6—2 స్కోరుతో వోడించారు. సబ్ జూనియర్స్ సింగిల్స్‌లో ఎం. ఎస్. ప్రకాశ్, రాజకుమార్‌ను 6—1, 6—1 స్కోరుతోను, బాబాబాలు, ప్రదీప్‌కుమార్‌ను 6—1, 6—1 స్కోరుతో వోడించాడు. (స్వ. వి.)

లాల్, ముఖర్జీలు ఫైనల్స్‌కు చేరిక

విజయనగరం, మార్చి 2: ప్రేమ్‌జిత్‌లాల్, ముఖర్జీలు నేటి ఉదయం డేనియల్ మోరెయు, హెచ్. ఎల్. దాస్‌లను 6—1, 7—5 స్కోరుతో వోడించి టెన్నిస్ ఛాంపియన్‌షిప్ డబుల్స్‌పోటీలో ఫైనల్స్‌కు చేరుకున్నారు.

మరొక పోటీలో నరేంద్రసింగ్, ఎస్. ఎస్. మిశ్రాలు బికుత్రెమ్, బలరాంలను 10—12 8—6, 10—8 స్కోరుతో వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నారు.

బాడ్మింటన్ పోటీలో భారత్ మోటార్స్ గెలుపు

గుడివాడ, మార్చి 2: ఇక్కడ జరుగుతున్న ఇన్విటేషన్ బాల్‌బాడ్మింటన్‌పోటీలో ఫైనల్ లీగ్ పోటీలో భారత మోటార్స్(రాజమండ్రి) జట్టు గెలుపొందినది.

ఇంటెగ్రేటెడ్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టు ద్వితీయ స్థానం పొందినది.

ఈ పోటీలో భారత మోటార్సుజట్టుకు అయిదు వెయిటుల్లు వచ్చాయి.

కలెక్టర్ శ్రీ వి. ఎస్. శాస్త్రి బహుమతి ప్రదానోత్సవ సభకు అధ్యక్షత వహించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు ప్రధాన అతిథిగా విచ్చేసారు. శ్రీమతి పద్మావతి ప్రభాకరరావు బహుమతులు పంచారు. టోర్నమెంటు కార్యదర్శి శ్రీ డి. విష్ణుమూర్తి వివేదిక చదివారు. ఆంధ్ర బాల్‌బాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ ఎ.రామమోహనరావు కూడా మాట్లాడారు. ఇక్బాల్ (దక్షిణమధ్యరైల్వే) స్వామినాథన్ (ఎ. ఎస్. ఆర్. సి.)లకు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు.

ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ ఆదమ్ మాలికు ఫిబ్రవరి 21 వ తేదీ భారతప్రధాని శ్రీమతి గాంధీతో సంభాషించారు.

69-70 లో కేంద్ర రంగం ప్రణాళిక ఖర్చు 1223 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 2: 1968—69 సంవత్సరంకంటే 1969—70 సంవత్సరంలో కేంద్రరంగంలో ప్రణాళికా ఖర్చు 93 కోట్ల రూపాయలు అధికంగా వుంటుందని కేంద్ర ఆర్థికశాఖ ఖర్చుపిభాగం కార్యదర్శి శ్రీ గోవిందన్‌నాయర్ నిన్న పేర్కొన్నారు.

1969—70 లో అదనంగా నిధుల సేకరిస్తున్నప్పటికీ, కేంద్రరంగంలో ప్రణాళికా ఖర్చు పెంచడని అనుకోవటం తప్పు అని ఆర్థికశాఖ ప్రతినిధి అన్నారు.

1968—69 సంవత్సరానికి కేంద్ర రంగంలో ప్రణాళిక ఖర్చు 1170 కోట్లని నిర్ణయించారు. 1969—70కి కేంద్ర రంగంలో 1223 కోట్లు ఖర్చుపెట్టాలని నిర్ణయించినట్లు శ్రీ నాయర్ పేర్కొన్నారు.

సామాన్యపౌరులకు బడ్జెట్‌తెచ్చినతిప్పలు

అహమ్మదాబాద్, మార్చి 2 : కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలు ఆకాశవాణిలో ప్రసారం అయిన క్షణాలలోనే అహమ్మదాబాద్ నగరంలో సిగరెట్లధర పెట్టెకు 10 నుండి 15 పైసలు పెరిగింది.

అన్ని వస్తువుల ధరలు మొత్తంమీద పెరుగుతున్నాయి, కాబట్టి కూరగాయల ధరలు గూడా పెంచక తప్పటం లేదని కాయకూరల వర్తకులు చెబుతున్నారు.

నగరంలో కిరసనాయిలు, సబ్బుల ధరలు గూడ బదునుండి ఎనిమిది పైసలవరకు పెరిగింది.

బొంబాయిలో

కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలవలన బొంబాయి నగరంలో సాధారణ పౌరుని జీవన వ్యయం మరికొంత పెరిగింది.

కిరసనాయిలు, పంచదార, మోటారు స్పిరిటు, సిగరెట్లు ధరలు పెరగటమే కాకుండా, కొన్ని ప్రాంతాలలో యీ సరుకులు అసలు దొరకటమేలేదు.

బడ్జెటుకు ముందు పంచదార ధర రు. 3—60 నుండి రు. 3—70 వరకు వుండగా, యిప్పుడు రు. 3—85 దాకా వున్నది.

చాలామందికి ఇష్టమైన సిగరెట్లు బజారులో అసలు దొరకటమేలేదు. ఒక ముఖ్యరకం సిగరెట్టుపెట్టె ఖరీదు బడ్జెటుకు ముందు 80 పైసలు వుండగా, యిప్పుడు 90 పైసలకు అమ్ముతున్నారు. తమకు కొత్తగా సరుకు రానేలేదని చాలామంది చిల్లర వర్తకులు చెబుతున్నారు.

అనేక దుకాణాలముందు కిరసనాయిలుకై జనం బారులుతీర్చి నిల్చుని వుండటం కనిపించింది.

పట్టణాలలో వంటకై ఉపయోగించే కిరసనాయిలుపై పెంచిన సుంకం కిలోలీటరుకు 40 రూపాయలు వుంటుందని ఒక వర్తకుడు చెబుతున్నాడు.

కొబ్బరితోటల అభివృద్ధికి పథకం

కొచ్చిన్, మార్చి 2 : దేశంలో కొబ్బరి పంట అభివృద్ధికిగాను ఆయిల్ ఒక పథకాన్ని తయారు చేస్తున్నట్లు కొబ్బరి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ పి. వి. గజపతిరాజు నిన్న ఇక్కడ చెప్పారు.

వివిధ రాష్ట్రాలలోని కొబ్బరితోటల పెంపకాన్ని, సాంస్కృతిక సంప్రదాయాలను పరిశీలించి యీ పథకాన్ని రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు.

సీటిపారుదల సౌకర్యాలు కలుగ చేయడం ద్వారా కొబ్బరి ఉత్పత్తి అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయనీ, రాబడిని మూడు రెట్లు, నాలుగు రెట్లు కూడా చేయవచ్చుననీ అన్నారు.

కేరళలో కొబ్బరి తోటల అభివృద్ధి పథకాన్ని పరిశీలించేందుకు ఇప్పుడాయన యీ రాష్ట్రంలో రెండు వారాలపాటు పర్యటిస్తున్నారు.

జలవర్ధక ఆహార పరిశోధనాలయం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పు

హైదరాబాద్, మార్చి 2: హైదరాబాదులోని సూట్రిషన్ రీసర్చి లేబొరేటరీలకు పారిశ్రామిక వివాదాల చట్టం వర్తించదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిన్న తీర్పు ఇచ్చింది.

ఇద్దరు పనివారు పెట్టుకున్న దరఖాస్తుపై యీ లేబొరేటరీలు పరిశ్రమయేనని కార్మిక న్యాయస్థానం నిశ్చయించింది. ఈ లేబొరేటరీలో 150 మంది పనివారు పనిచేస్తున్నందున దీనిని యీ న్యాయస్థానం పరిశ్రమగా పేర్కొంది.

ఈ తీర్పుపై హైకోర్టుకు అప్పీలు చేయగా, యీ లేబొరేటరీ ముఖ్య కార్యక్రమం పరిశోధన అనే విషయంలో అనుమానం లేదనీ, అది పరిశ్రమ కాదనీ తీర్పుఇచ్చారు.

ఏవి.యమ్ ప్రొడక్షన్స్ నేడే చూడండి!

మూగనోము

డైరెక్షన్ డి. యోగానంద

మాటలు డి.వి. నరసరాజు B.A.

సమయుగ

AVM PRODUCTIONS

బెంగాల్ లాంప్

వెలుగు ద్వారా చీకట్లు మటుమాయ మగును



ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకపు జి. వి. పరుశురామ్ & కో. హైదరాబాద్-4. A.P.

ప్రేక్షక మహాశయుల ఆనందోత్సాహాల ప్రతిబింబమే చలనచిత్ర జీవితంలో శతదినోత్సవం

అది పరిశ్రమకే ఒక కీర్తి సోపానం,

నిర్మాతలకు అది స్వర్ణకిరీటం,

కళాకారులకు కర్పూర నీరాజనం,

శతదినోత్సవానికి నాందీగీతంగా

"అదృష్టవంతులు"

షష్టిపూర్తి మహోత్సవము జరుపుకొంటోంది

నేడే

జగపతి పిక్చర్స్

అదృష్టవంతులు

దర్శకత్వం: వి. మధుసూదనరావు * నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్, B.Sc.

LAKSHMI

ఆంధ్ర, సైజాం: లక్ష్మీ ఫిలింస్ కిడెడ్: శ్రీ ఫిలింస్ మైసూరు: కె.వి.యన్. మూవీస్.

రైతులకు విరివిగా రుణాలుమంజూరు

—స్టేట్ బ్యాంకు పథకం

న్యూఢిల్లీ, మార్చి 2: వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థికసహాయం చేయటానికి స్టేట్ బ్యాంక్ ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ పథకం క్రింద, భూమికొనుగోలు మినహాయించి, యితర వ్యవసాయ కార్యక్రమాలకై పురోగామి వ్యవసాయదారులకు, రాయితీ లభించేంగా వున్న కౌలుదారులకు స్టేట్‌బ్యాంకు ఋణసౌకర్యం కలుగజేస్తుంది.

విత్తనాలు, ఎరువులు, వ్యవసాయానికి కావలసిన యంత్రపరికరాలు భూసార పరిరక్షణ పరికరాలు కొనుగోలుకు, గొట్టపుబావులకు, చివరకు వ్యవసాయ కార్మికులను నియమించటానికిగూడా స్టేట్‌బ్యాంకు ఋణం యిస్తుంది.

మామూలు పంటలు వేయటానికేగాక పండ్ల తోటలకు, కోళ్ళ పరిశ్రమకు, పశుసంపద అభివృద్ధికిగూడా స్టేట్ బ్యాంకు యీ పథకంక్రింద ఋణం మంజూరు చేస్తుంది.

రైతులు ఎరువులు, యంత్రాలు, విత్తనాలు మొదలైనవి కొనుగోలు చేయటానికై స్టేట్‌బ్యాంకు పంటలను తాకట్టుపెట్టుకుని ఋణాలు మంజూరు చేస్తుంది. కోతల అనంతరం ఆ పంటలను అమ్మి ఋణాలను తీర్చవలసి వున్నది. ఇంక మిగిలిన మొత్తంపై ఎనిమిదిన్నర శాతం వడ్డీ వసూలు చేస్తారు.

పండ్లమొక్కలు, ట్రాక్టర్లు, యితర వ్యవసాయ పరికరాలు కొనుగోలుకై రైతులకు స్టేట్‌బ్యాంకు యిచ్చే ఋణాన్ని రైతులు వాయిదాల పద్ధతిపై చెల్లించటానికి వీలున్నది.

ఈ యంత్రాలు ఖరీదులో నాలుగవ వంతు రైతు భరించాలి. మిగిలిన మొత్తాన్ని అయిదు సంవత్సరాలలో వాయిదాలలో చెల్లించవలసి వుంటుంది. చెల్లింపు జరుగుతున్న కాలంలో ఆ యా యంత్రాలు బ్యాంకు లాకట్టులో వుంటాయి.

పంటలు వేయటానికి, పండ్ల తోటల పెంపకానికి, కోళ్ళ పెంపకానికి, పశుసంపద అభివృద్ధికి యిచ్చే ఋణం 5 నుండి 7 సంవత్సరాలలో చెల్లించవలసి వుంటుంది. దీనికి ఎనిమిదిన్నర శాతం వడ్డీ వసూలుచేస్తారు.

పన్నుల సవరణచట్టం

పార్లమెంటు ప్రస్తుత సభల కాలంలో మొరార్జీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 2 : లోకసభ ప్రస్తుత సమావేశాలలో ఉపప్రధాని శ్రీ దేశాయ్ పన్నుల సవరణ చట్టాన్ని ప్రతిపాదిస్తారు.

శ్రీ మొరార్జీదేశాయ్ బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించిన పన్నులను, భూతలింగం సంఘం, పరిపాలనా సంస్కరణల సంఘం ప్రత్యక్ష పన్నుల పై చేసిన సిఫార్సుల పై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలను యీ సవరణ చట్టంలో పొందుపరుస్తారు.

ఆదాయం పన్నుల చట్టంసవరణలేకాకుండా, యంత్రాల వాడకం పై మునుపటిరాను 7 నుండి 10 శాతం వరకు పెంపుదల కూడ యీ సవరణ చట్టంలో పొందుపరుస్తారు.

పశ్చిమ బెర్లిన్‌లోనే ఫెడరల్ అధ్యక్ష పదవికి ఎన్నికలు

బాన్ నిర్ణయంపై ఛాన్సలర్ కిసింగర్ ప్రకటన: రష్యా తో చర్చల వైఫల్యం

బాన్, మార్చి 2: సోవియట్ యూనియన్, తూర్పు జర్మనీలు ఉద్రిక్తత పరిస్థితిని కల్పిస్తున్నప్పటికీ అనుకున్న కార్యక్రమం ప్రకారం మార్చి 5 వ తేదీన ఫెడరల్ అసెంబ్లీ, పశ్చిమ బెర్లిన్‌లో సమావేశంకావలుందని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ కర్ట్ జార్జికిసింగర్ నిన్న రాత్రిప్రకటించారు.

రానున్న దినాలలో తీవ్రంగా కొనసాగే ఈ ఉద్రిక్త పరిస్థితిని మనం ఎదుర్కొనగలమని ఆయన అన్నారు. సోవియట్ ప్రతినిధి సిమాన్ త్సరాప్కిన్, ముగ్గురు పశ్చిమ రాజ్యాల పౌరుష్య ప్రతినిధులతో చర్చలు జరిపిన అనంతరం ఆయన పై విధంగా ప్రకటించారు.

బెర్లిన్ సమస్యపై మాస్కోలో రాజీ కుదుర్చుకోవడానికి చివరిక్షణంలో ప్రయత్నంగా శ్రీ కిసింగర్ నిన్న సోవియట్ రాయబారిని తన భవనంలో కలుసుకున్నారు.

రెండున్నర గంటల సేపు సమావేశం జరిపిన అనంతరం, పరిస్థితిలో ఏమీ మార్పు లేదని ఉభయపక్షాలవారు ప్రకటించారు. పరిమిత సమావేశం జరగడం ఈ వారంలో ఇది మూడవసారి.

పశ్చిమజర్మనీ కోసం పశ్చిమ బెర్లిన్ సైనిక పరికరాలు తయారు చేస్తున్నట్లు వాటిని ఫెడరల్ రిక్లిక్కుకు రహస్యంగా రవాణా చేస్తున్నట్లు ఒక ఎత్తంలో సోవియట్ యూనియన్ చేసిన ఆరోపణలను తాను కొట్టివేసినట్లు కిసింగర్ తెలిపారు.

పశ్చిమ జర్మనీకి ఎన్నడూ ఆలాంటి విషయాలలో జోక్యం లేదని తాను స్పష్టంచేశానని ఆయన అన్నారు.

అధ్యక్ష పదవికి ఎన్నికలను పశ్చిమ జర్మనీలో కాక మరొక చోట జరిపేందుకు ప్రతిగా పశ్చిమబెర్లిన్ పౌరుల రాకపోకలపై ఆంక్షలు తొలగించే విషయంపై దీర్ఘకాలిక ఏర్పాట్లపై చర్చించడం సరళమైన విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఫెడరల్ ఎన్నికలు పశ్చిమ బెర్లిన్‌లో నే జరుగుతాయని చెప్పారు.

సోవియట్ సేనల సంచలనం దృష్ట్యా డ్యూయిస్—కారేటి జాతీయ రహదారి 110 వైపున్న ప్రాంతం మూసివేయబడిందని పశ్చిమ వర్గాల వారన్నారు.

రానున్న కొద్ది రోజులలో తూర్పు జర్మనీ రహస్య కూటం సేనల విన్యాసాల సందర్భంలో ఈ రహదారి మళ్ళీ మూసివేయబడుతుందని ఒక అధికారి చెప్పారు.

కమ్యూనిస్టులు అభ్యంతరం చెప్పినప్పటికీ వచ్చే బుధవారం పశ్చిమ బెర్లిన్‌లో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరపాలన్న పశ్చిమ జర్మనీ నిర్ణయం దుష్ట్యా ప్రతీకార చర్యగా కమ్యూనిస్టు దేశాల సైనిక విన్యాసాలు ప్రారంభమైనవి.

తెనాలిలో నవగ్రహ ఆలయం

కంచికామకోటి పీఠాధిపతిచే ప్రతిష్ఠ

తెనాలి, మార్చి 2: ఇక్కడి గంగమ్మపేటలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో నవగ్రహ ఆలయానికి, పంచేశ్వరపరివార దేవతలకు, అర్ధనారీశ్వర, శంకరనారాయణ, కాలభైరవ, బాలసుబ్రహ్మణ్యులకు బుటేలు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యప్రతిష్ఠన జరిపారు.

శ్రీ రాజేశ్వర, శ్రీ పర్వతవర్ధని, శ్రీ రత్నగర్భగణపతి, నవగ్రహ ఆలయాల శిఖరాలపై శ్రీ జయేంద్రసరస్వతి స్వాములు వారు మహాకుంభాభిషేకం జరిపారు.

మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి. వి. ఎ. గోపాలస్వామి భూదానంతోటి, ఆలయ మర్యాదతోటి శ్రీ స్వాములవారికి స్వాగతం ఇచ్చారు.

శ్రీ పిడ్డనూడి మల్లికార్జునశాస్త్రులు శాస్త్రోక్తంగా ఆలయాలు జరిపారు.

ఈ సందర్భంగా వేలాది మంది పేదలకు అన్నదానం చేశారు.